వినోదానికి కథలు, సీరియల్స్
జ్ఞానానికి వివిధ శీర్షికలతో
గుల జోక్యములతో పిల్లలను, పెద్దలను
రంజింప చేసే....
తెలుగు కామిక్స్ మాస పత్రిక
నవచిత్రకథ

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA | Simultaneously Published From HYDERABAD & VIJAYAWADA | Regd. H/HD 231

సంపుటం: 77 సంచిక: 290 | సదయం * | హైదరాబాదు సోమవారం 21-1-91 | పుటలు: 6 వెల: 1-30 పైసలు (విజయవాడ్వారా సర్కార్తి పది పైసలు అదనం)

ఆలపాటి రామచంద్రరావు కళాపీఠం
ఏలూరు సమర్పించు
భారతీయ నృత్యోత్సవములు
కథాకళి, ఒడిస్సీ, మణిపురి, పేరణి, బంజారా, వగైరా
వివిధ రాష్ట్రముల నృత్యరీతులను చూసి ఆనందించండి
సర్ సి.ఆర్.రెడ్డి కాలేజి ఆడిటోరియంలో
జనవరి 24,25 తేదీలలో సా॥గం॥ 5-30 ని॥లకు.
అందరూ ఆహ్వానితులే

టర్కీనుంచి ఇరాక్ పై అమెరికా దాడి

లండన్, జనవరి 20:

అమెరికా, దాని మిత్ర దేశాల యుద్ధ విమానాలు ఆదివారం దక్షిణటర్కీలోని ఒక స్థావరం నుండి బయలుదేరివెళ్లి ఇరాక్‌లోని సైనిక స్థావరాలపై బాంబుల వర్షం కురిపించడం ప్రారంభించాయి.

ఇది వరకు సౌదీ అరేబియా నుండి, విమాన వాహక నౌకల నుండి బయలు దేరే యుద్ధవిమానాలు ఇరాక్‌లోని విమానాశ్రయాలపై, రక్షణ స్థావరాలపై దాడులు జరుపుతూ వచ్చాయి. ఇప్పుడు టర్కీ నుండి బయలుదేరి సైన్యాలపై దాడులను ప్రారంభించాయి.

ఇరాక్ ఉత్తర సరిహద్దులో మూడు రోజుల క్రితమేస్వల్పస్థాయిలో ప్రారంభమైన ఈ రెండవ యుద్ధరంగం యిప్పుడు తీవ్రరూపం దాలుస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి.

అమెరికా యుద్ధ విమానాలు గల్ఫ్‌జలాల్లో ఇరాక్ ఏర్పాటు చేసిన విమాన విధ్వంసక శతఘ్ని ప్లాట్‌ఫారాలను నిన్న ధ్వంసం చేశాయి. ఐదుగురు ఇరాకీలను హతమార్చి మరో ఐదుగురు ఇరాకీలను యుద్ధఖైదీలను తీసుకుపోయాయి.

ఇరాకీ విమాన విధ్వంసక శతఘ్ని దళాలు మందుగుండు సామగ్రిని యథేచ్ఛగా కాకుండా ఆచితూచి వాడుతున్నాయని అమెరికా పైలట్లు చెప్పారు.

సౌదీ అరేబియా ఉత్తర సరిహద్దున భూతల యుద్ధం జరిగింది.

ఇది యిలావుండగా ఇరాక్ వరుసగా రెండు రోజులు ఇస్రాయిల్‌పై 'స్కడ్' మిసెల్లీలతో దాడులు జరిపిన దృష్ట్యా, ఆ క్షిపణులను గగనతలంలోనే ఎదుర్కొని కొట్టివేసే కొత్త "పాట్రియట్" మిసెల్లీలను ఇస్రాయల్‌కు అమెరికా సమకూర్చిందని బి.బి.సి. వెల్లడించింది.

ఇరాక్ దాడులకు ప్రతీకార చర్య తీసుకోబోమని ఇస్రాయిల్ హామీ యిచ్చిందని అమెరికా సెనేట్ ప్రతినిధి చెప్పిన విషయాన్ని ఇస్రాయిల్ ఖండించింది. ఇస్రాయిల్ ప్రతీకార చర్యతీసుకోకుండా చూచేందుకు అమెరికా అధ్యక్షుడు శ్రీ బుష్ ఒక ఉన్నతాధికార బృందాన్ని ఇస్రాయిల్‌కు పంపుతున్నారు.

ఇది ఇలా వుండగా భద్రతా మండలి అధ్యక్షుడు గత రాత్రి ఇరాక్ రాయబారిని కలుసుకొని గల్ఫ్ ప్రాంతంలో శాంతి ప్రతిపాదనలను గురించి చర్చించారు.

కువైట్ నుండి శాంతియుతంగా తన సేనలను ఉపసంహరించుకునేట్లు ఇరాక్‌కు నచ్చ జెప్పవలసిందిగా ప్రపంచదేశాలను సోవియట్ అధ్యక్షుడు శ్రీ గోర్బచేవ్ కోరారు.

గల్ఫ్‌లో మారిన యుద్ధవ్యూహం

దేశీయ సైనికదళాలు గణనీయమైన విజయాలు సాధించగలిగాయి. ఇరాక్ గగనతలంపై ఆధిపత్యం సంపాదించడంలోనూ, ఇరాక్‌లోని తమ లక్ష్యాలను అత్యంత అధునాతన సాంకేతిక ఆయుధాలతో ధ్వంసం చేయడంలోను ఎదురులేకుండా ముందుకు సాగుతున్నాయి.

అయితే ఇరాక్ అధ్యక్షుడు సద్దాంహుస్సేన్ కానీ, అతడి సైనికదళ సామర్థ్యం కానీ అణువంతకూడా చెదరడంలేదు. అందువల్ల పదాతిదళ యుద్ధానికి సన్నద్ధమవుతున్నా రంగంలో దిగడం తొందరపాటు అవుతుందేమోనని ఆలోచనలు సాగుతున్నాయి.

"సైనికదళాల చరిత్రలో యీ మూడు నాలుగురోజులు అత్యంత విజయపూర్ణమైనవి. నా హృదయగతమైన భావనయిది. కానీ నా బుద్ధికి సద్దాంపై అనుమానం ప్రబలుతోంది. ఎదురుదాడి చేయకుండా సద్దాం నిర్లిప్తంగా వుండడానికి ఏదో కారణం వుండాలి. అదే నన్ను ఆందోళనకు గురిచేస్తుంది" అని ఒక అమెరికన్ వైమానికదళ సీనియర్ అధికారి అన్నారు.

ఇది ఇలా వుండగా ఇజ్రాయెల్ వ్యూహంలో అనిశ్చిత పరిస్థితివల్ల "డిజర్ట్ స్టార్మ్" యుద్ధవ్యూహంలో క్లిష్టత ఏర్పడింది. ఇజ్రాయెల్ కనుక రంగంలోకి దిగితే బహుదేశీయ సైన్యాలలోని అరబ్ దళాలు విడిపోవడం, గల్ఫ్ సైనికరంగ వ్యూహంలో రాజకీయ యుద్ధం ప్రారంభమవుతాయి. ఇరాక్‌పై సమిష్టి పోరాటానికి విఘాతం కలుగుతుంది.

ఇప్పటికే ఇరాక్‌పై జరిగిన వైమానిక దాడులవల్ల ఇరాక్ ఎదుర్కుదాడి సామర్థ్యం దెబ్బతిన్నది. ఇరాక్‌లోని కమ్యూనికేషన్ల వ్యవస్థ పాడయింది. రాడార్, విమాన విధ్వంసక వ్యవస్థలు ధ్వంసమయ్యాయి. దానికితోడు ఇరాక్‌లోని రిపబ్లికన్ గార్డ్ దళాలు కూడా బాంబింగ్‌లో బాగా నష్టపోయాయని తెలుస్తోంది.

గల్ఫ్‌లోని నౌకలనుండి ప్రయోగించిన క్రూజ్ క్షిపణులు అమెరికన్లకు ఎలాటి ప్రాణాపాయం కలగకుండా ఇరాక్‌లోని లక్ష్యాలను దెబ్బతీస్తున్నాయి. ఎఫ్-117 బాంబర్ విమానాలు ఇరాక్‌లోని నిర్దేశిత ప్రదేశాలను నాశనం చేయడమేకాక ఆ విధ్వంసం ఫోటోలనుకూడా తీసు

(మిగతా 6వ పేజీలో)

సద్దాంమౌనంపై అమెరికా అనుమానం

గల్ఫ్ యుద్ధంలో మొదటి మూడురోజులలో అమెరికా నేతృత్వంలోని బహు

సౌదీ అరేబియా ఎడారిలో ఇసుక తుఫానులు సృష్టిస్తూ ముందుకు సాగుతున్న బ్రిటిష్ ఛాలెంజర్ టాంక్.

ఇరాక్ "ఆగ్నేయాస్త్రం"?

ఇరాక్ "అగ్నేయాస్త్రాన్ని" తయారు చేసిందట! కువైట్ నుంచి పారిపోయివస్తున్న శరణార్థులు ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ అగ్నేయాస్త్రం చమురు గొట్టపుమార్గం (పైప్‌లైన్) రూపంలో వుందని వీరు చెప్పారు. అంతేకాదు కువైట్‌లో వున్న పాలస్తీనా గెరిల్లాలకు ఇరాక్ సైన్యం విస్తారంగా గెరిల్లా కార్యకలాపాలలో శిక్షణ యిస్తున్నదని కూడా వారు తెలియజేశారు. రాత్రిపూట ఇరాకీ సైనికులు తాము అక్రమించుకున్న భవనాలలో, ఇళ్లలో గెరిల్లా యుద్ధం విన్యాసాలు చేస్తున్నారని వీరు తెలిపారు. తనిఖీ కేంద్రాలవద్ద గార్డులుగా పనిచేయడంకోసం, ఇతరత్రా ఉపయోగాలకోసం పాలస్తీనీయులకు శిక్షణ యిస్తున్నారని, ఇరాకీ సైనికుల దగ్గర కాల్పనికోవ్ మరతుపాకులు, ఎం-60 మరతుపాకులు వున్నాయని శరణార్థులు చెప్పారు. కువైట్‌లో దాదాపు 15వేల నుంచి 20వేల మంది వరకు పాలస్తీనీయులకు గెరిల్లా శిక్షణ యిచ్చి అయుధాలు సమకూర్చారు. కువైట్‌లో పాలస్తీనీయులు దాదాపు ఏడు లక్షల మంది వున్నారు.

కువైట్ సరిహద్దు పొడవునా 30 అంగుళాల వ్యాసంగల చమురుగొట్టపు మార్గాన్ని ఇరాకీలు ఏర్పాటుచేశారు. అమెరికా, దాని మిత్రరాజ్యాల పదాతిదళాలు ముందుకు దూసుకువచ్చే తరుణంలో వాటిని అటకాయించడానికి ఈ చమురు గొట్టాన్ని (పేల్చివేసి మంటలను సృష్టిస్తారట! ఈ మంటలలో నుంచి టాంకులు, కవచదళాలు ముందుకు చొచ్చుకొనిరావడం చాలా కష్టమవుతుంది. దీనికితోడు కువైట్‌లోకి వచ్చే రహదారులన్నింటిని ఇరాకీ సైనికులు గోతులమయం చేశారు. మూడుమీటర్ల వెడల్పు, ఒకమీటరు పొడవున్న ఈ గోతులు వదిమీటర్లకు ఒకటి చొప్పున వున్నాయి. ఇలాంటి గోతులు వందల సంఖ్యలో చూశామని, రోడ్లు పాములా మెలికలు తిరిగివున్నాయని శరణార్థులు వెల్లడించారు. ఇరాకీ సరిహద్దులో వ్యవసాయక్షేత్రాలను సైనికస్థావరాలుగా మార్చివేసి, ఆయుధసంపత్తితో నింపివేశారనికూడా వారు తెలిపారు. చమురుబావులలో కూడా డెటోనేటర్లను అమర్చారని మీటనొక్కితే చాలు ఆ బావులు పేలిపోయి మంటలు ఆకాశాన్ని అంటుతుందని ఒక శరణార్థి చెప్పాడు! టాంకులలో నాలుగురోజులకు సరిపడిన చమురునిల్వ చేశారని, ఈ టాంకులను సరిహద్దుకు తరలిస్తున్నారని అవసరమైతేవీటిని కూడా (పేల్చివేసి అగ్నేయాస్త్రాలుగా సంధించడానికి సద్దామ్ వర్గీకం వేశాడని ఆ శరణార్థి పేర్కొన్నాడు.

కువైట్‌లో అపారసంపదకు కొదవ బాగా ఏర్పడింది. ధరలు చుక్కల్ని తాకుతున్నాయి. ఇంతకు ముందే నన్నదూ తిండికోసం బాధపడని కువైటీలు తమ దగ్గర వున్న విలువైన వస్తువులను విక్రయించి ఆహారాన్ని కొనుగోలు చేసుకుంటున్నారు. రొట్టెకోసం క్యూలు పెరిగిపోతున్నాయి. బియ్యం 45కిలోల బస్తాధర 250 ఇరాకీదీనార్లకు పెరిగింది. ఇది మామూలుధర కన్నా మూడురెట్లు ఎక్కువ. కువైటీలు చాలామంది ఈ పరిస్థితిని తట్టుకోలేక పారిపోతున్నారు. దారిలో ఇరాకీ సైనికులు వారిని అడ్డగించి, వారి దగ్గరవుండే వస్తువులను, గుర్తింపుకార్డులను కూడా చేజిక్కించుకుంటున్నారు. ఈ గుర్తింపు కార్డులను ఇరాక్ నుంచి అక్రమంగా ప్రవేశించిన ఇరాకీలకు యిస్తున్నారట!

ఇరుపక్షాలయుద్ధనష్టాలు

బాగ్దాద్, జనవరి 20:

గల్ఫ్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి అమెరికాకు, దాని మిత్రదేశాలకు చెందిన 142 యుద్ధ విమానాలను కూల్చి వేశానని, శనివారం ఒక్క బాగ్దాద్‌పైనే 25 యుద్ధ విమానాలను, మూడు క్రూయిస్ క్షిపణులను కూల్చివేశానని ఇరాక్ ప్రకటించింది.

టిక్రిత్‌పై మిసెల్లీదాడి

ఆదివారం మరో 12 మిత్రదేశాల యుద్ధ విమానాలను తాను పడగొట్టినట్లు ఇరాక్ ప్రకటించింది.

సద్దాం స్వస్థలం టిక్రిత్‌పై మిసెల్లీ దాడి జరిగిందని, పలు కీలక ప్రాంతాలపైకూడా దాడులు జరిగాయని బాగ్దాద్ రేడియో పేర్కొంది.

శత్రువు జరిపిన విమాన, క్షిపణుల దాడులలో ఇరాక్ షష్టాన 70 మందికి పైగా చనిపోయారని, సాలా ఆలాదిన్ గవర్నరేట్‌పైన, బాగ్దాద్‌లోని ప్రాంతాలపైన ఈ దాడులు జరిగాయని, ఇరాకీ దళాలు ఈ దాడులను త్రిప్పి కొట్టాయని, 9 యుద్ధ విమానాలను పడగొట్టాయని ఇరాకీ రేడియో వెల్లడించింది.

అయితే ఇరాక్‌పై మొదటి మూడు రోజుల యుద్ధంలో మిత్రపక్షాల విమానాలు కురిపించిన బాంబుల వర్షంలో 94 మంది ఇరాకీలు చనిపోయారని, మరో 246 మంది గాయపడ్డారని, మిత్రపక్షాల తరపున 10 యుద్ధ విమానాలు మాత్రమే నష్టమయ్యాయని అమెరికా రక్షణశాఖ కార్యాలయం ప్రతినిధి చెప్పారు.

విమానయుద్ధంలో ఈ వది విమానాలు కూల్చి వేయబడినవని, విమానాశ్రయాలలో నిలిపివుంచిన చాలా విమానాలు బాంబుల దాడులలో ధ్వంసమయ్యాయని ఆ ప్రతినిధి చెప్పినట్లు నికోసియా రేడియో తెలియచేసింది.

ఇరాక్ చాలా మంది అమెరికా, దాని మిత్రదేశాలకు చెందిన యుద్ధఖైదీలను పట్టుకుందని, వారిని త్వరలో బాగ్దాద్‌లో పెరేడ్‌కు నిలబెట్టి టి.వి.లో. చూపిస్తారని వెనజులాలోని ఇరాక్ రాయబారి కార్యాలయంలో చెప్పారు. పాలస్తీనాకు విముక్తి లభించే వరకు ఇరాక్ ఇస్రాయల్‌పై బాంబు దాడులను కొనసాగిస్తుందన్నారు.

గత 48 గంటలలో బాగ్దాద్ 11 స్కడ్ క్షిపణులను ఇస్రాయల్‌పై ప్రయోగించి 47 మందిని గాయపరిచింది. అయితే ఈ క్షిపణులకు రసాయనిక ఆయుధాలు అనుసంధింపబడలేదు.

అమెరికా, దాని మిత్రదేశాల యుద్ధ విమానాలు ఇరాక్‌లోని 50 స్కడ్ క్షిపణి ప్రయోగ స్థావరాలపై దాడులు జరిపాయి. అయితే ఆ స్థావరాలు దెబ్బతినిపోలేదని అమెరికా ఉన్నతస్థాయి సైనికాధికారి ఒకరు చెప్పారు.

గత 24 గంటలలో మరో 5 ఇరాకీ యుద్ధ విమానాలను కూల్చి వేసినట్లు ఆయన చెప్పారు.



అమెరికన్ యుద్ధనౌకనుంచి "తోమాహాక్" మిసిలీ ప్రయోగ దృశ్యం

ఇరాక్ స్కడ్ మిసెల్లీబలం

వాషింగ్టన్, జనవరి 20:

ఇరాక్‌కు 'స్కడ్' మిసెల్లీలను ప్రయోగించేందుకు ఏర్పాటు చేసిన ప్రయోగకేంద్రాలు 30 వున్నాయని, ట్రక్కుల మీద (సంచార) నిర్మించిన ప్రయోగకేంద్రాలు 20కిపైగా వున్నాయని అమెరికా వేగు నివుణులు అంచనా వేశారు. 300 మొదలు వెయ్యి దాకా 'స్కడ్' క్షిపణులు ఇరాక్‌కు వున్నాయని వారు భావిస్తున్నారు.

ఈ ప్రయోగకేంద్రాలను, 'స్కడ్' క్షిపణులను నాశనం చేయడానికే ఈ యుద్ధంలో అమెరికా అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. ఈ క్షిపణులను వుంచిన కొన్ని గిడ్డంగులను అమెరికా యుద్ధ విమానాలు ఈ వరకే ధ్వంసం చేశాయి.

చేసిచూపిస్తాం

బాగ్దాద్, జనవరి 20:

చెప్పింది చేసిచూపిస్తామని, ఈ విషయం ప్రపంచానికంతటికీ తెలుసునని ఇరాక్ రేడియో పేర్కొంది.

యుద్ధాన్ని ప్రారంభించిన బుష్ దానిని అంతముందించలేరని, ఈ యుద్ధంలో బలప్రదర్శన, అది పట్టేదారి తెన్నులు, యుద్ధపరిణామాలు ఇరాక్ నిర్ణయించగలదని రానున్న రోజులు నిరూపించగలవని ఇరాక్ రేడియో పేర్కొంది.

'ప్రత్యేకఖలిస్తాన్ అర్థంలేని కోరిక'

చండీఘర్, జనవరి 20:

ప్రధాని శ్రీ చంద్రశేఖర్ పంజాబ్ వేర్పాటువాద ఉద్యమనాయకులను చర్చలకు ఆహ్వానించారు. ప్రత్యేక ఖలిస్తాన్ అన్న డిమాండ్‌కు అర్థం లేదన్న విషయాన్ని తాను ఈ చర్చలలో ఆనాయకులతో ఒప్పించగలని ప్రధాని అన్నారు.

తనతో అకాలీదళ్(మాన్) ప్రధాననాయకుడు సిమ్రంజిత్‌సింగ్‌మాన్ రెండవ విడత చర్చలు జరిపేందుకు సంసిద్ధమయితే, ఆయన వెంట ఖలిస్తాన్ వేర్పాటువాదులను కూడా తోడుంచుకోవాలని ప్రధాని శ్రీ చంద్రశేఖర్ అదివారం మొదటిసారిగా అధికార పర్యటనకు చండీఘర్ వచ్చిన సందర్భంలో విలేఖరులతో అన్నారు.

ప్రధాని విమానంలో నగరం చేరుకోగానే, పంజాబ్ గవర్నర్, శ్రీ ఓ.పి. మల్హోత్ర, హర్యానా గవర్నర్ శ్రీ డి.ఎల్.మండల్, హర్యానా ముఖ్యమంత్రి శ్రీ ముకుంపింగ్ కేంద్రమంత్రి శ్రీ పారమోహన్‌ధావన్ విమానాశ్రయంలో ప్రధానికి ఘనస్వాగతం పలికారు. ప్రస్తుతం దేశంలో పెట్రోలియం ఉత్పత్తుల నిల్వలు సరిపడావున్నాయని, శ్రీ చంద్రశేఖర్ అన్నారు. ప్రజలు పెట్రోలియం ఉత్పత్తులను, అతి జాగ్రత్తగా వినియోగించుకుంటూ పొదుపు పాటించాల్సి వుందని ఆయన కోరారు. గల్ఫ్ యుద్ధాన్ని ఆసరాగా తీసుకొని వ్యాపారులు సరుకులను అక్రమంగా దాచివేసి కృత్రిమకొరత సృష్టించకూడదని అలాంటి వారిమీద కఠిన చర్యలు తీసుకోగలమని ప్రధాని హెచ్చరించారు. రేట్లు విపరీతంగా పెంచి వస్తువులు అమ్మేవారిపై కఠినచర్యలు తీసుకోగలమని కూడా ఆయన హెచ్చరించారు.

12మందిహతం

చండీఘర్, జనవరి 20:

పంజాబ్‌లో శనివారం రాత్రి జరిగిన వివిధ కాల్పుల సంఘటనల్లో ఎనిమిది మంది తీవ్రవాదులు, నలుగురు సామాన్యులు చనిపోయారు.

శనివారం రాత్రి నుండి ఆదివారం సాయంత్రం వరకూ ఉగ్రవాదులకు, పోలీసులకు మధ్య కాల్పులు జరిగాయి.

బి.జె.పి. ఎన్నికల వ్యూహం

న్యూఢిల్లీ, జనవరి 20:

వచ్చే సాధారణ ఎన్నికలలో 'కుహనా లౌకికవాదా'న్ని దుయ్యపట్టడం తన ప్రధాన నినాదంగా వుంచుకుని ఎన్నికల రంగంలో విజృంభించాలని భారతీయ జనతాపార్టీ నిర్ణయించుకుంది. ఆదివారం జరిగిన పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో పై నిర్ణయం తీసుకున్నారు.

వదకొండు మంది సభ్యులుగల కమిటీకి పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్.ఎస్.భండారి నాయకత్వం వహించారు. ఈ కమిటీ సమర్పించిన నివేదికను వచ్చే ఎన్నికలకు పార్టీ నిర్వహించవలసిన కార్యకలాపాలను సమావేశంలో చర్చించారు. భవిష్యత్‌లో పార్టీ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యల గురించికూడా చర్చించారు.

ఎన్నికలలో దక్షిణాది నుండి ఎక్కువ సీట్లు సంపాదించేందుకు, హిందు ఐక్యత రామజన్మభూమి నినాదం బాగా వాడుకోవాలని సమావేశం నిర్ణయించింది.

ఈ రకమైన పద్ధతులు అవలంబిస్తూ ఎన్నికల 'గోల్' సాధించాలని పథకం సిద్ధం చేసారు. బాధ్యతాయుతమైన కార్యకర్తలను, ఆయా నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జ్‌లుగా నియమించడానికి అప్పుడే చర్యలు తీసుకున్నారు.

ఆరురోజులపనివారం

నెల్లూరు, జనవరి 20:(నవవార్త)

రాష్ట్రంలో ఎన్.జి.వో.ల పనిదినాలు ఆరు రోజులుగా తిరిగి ప్రారంభించే ప్రయత్నంలో భాగంగా ఎన్.జి.వో. నాయకులతో చర్చలు జరుపుతున్నట్లు, ఇప్పటికే కొందరు ఎన్.జి. వో. నాయకులతో మాట్లాడినట్లు, నిర్ణయం త్వరలో తీసుకోబోతున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దన్ రెడ్డి వెల్లడించారు.

స్థానిక శాసనసభ్యుడు, శాసనసభలో ఇండిపెండెంట్ల నాయకుడు శ్రీ జె.కె. రెడ్డి నివాసంలో ఆదివారం ఉదయం జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. రాష్ట్రంలో నక్సలైట్ల ఉద్యమం కొంతవరకు తగ్గుముఖం పట్టిందని ఆయన ఒకప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

తుపాకీతో రాజ్యం చేయాలన్నది తాము సహించబోమని, తుపాకి రాజ్యాన్ని అనుమతింబోమని శ్రీ జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు.

మీరు ముఖ్యమంత్రి కాగానే నక్సలైట్లు కిడ్నాపులు చేయడం అన్న వ్యూహానికి స్వస్తి పలికినట్లు మీరు భావిస్తున్నారా? అన్న ప్రశ్నకు ఆయన 'నో కామెంట్' అని సమాధానమిచ్చారు. నిరుపేదల గృహాల నిర్మాణానికి ఇచ్చిన రుణాలను అధికారులు నిర్బంధంగా వసూలు చేస్తున్నారన్న విషయాన్ని ముఖ్యమంత్రి ఖండించారు.

అధికారులు యథాప్రకారం వసూలుచేస్తారే తప్పా ఎలాంటి నిర్బంధాలు చేయడంలేదని ఆయన చెప్పారు. నెల్లూరు జిల్లాలో తరచు తుఫానులు సంభవిస్తూవున్నాయని, ప్రపంచబ్యాంక్ అధికారులతో చర్చించి తగు న్యాయం చేయగలనని శ్రీ జనార్దన్ రెడ్డి హామీ ఇచ్చారు.

స్వచ్ఛందసంస్థల సేవ ప్రశంసనీయం

పేదరికాన్ని నిర్మూలించేందుకు, పేద ప్రజల జీవనవరిస్థితులు మెరుగుపరిచేందుకు, ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని పేదప్రజల అభ్యున్నతికి స్వచ్ఛంధసంస్థలు ఎంతో కృషి చేస్తున్నాయని, ముఖ్యమంత్రి శ్రీ జనార్దన్ రెడ్డి, ఆదివారం నెల్లూరులో రోటరీక్లబ్ వారు ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు. లాభనష్టాలను పరిగణలోకి తీసుకోకుండా ఆదర్శభావంతో విద్యాసంస్థలను నిర్వహించేందుకు ముందుకు వచ్చే స్వచ్ఛంధసంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వం సహకరించగలదని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమావేశంలో రోటరీక్లబ్ తరపున పాల్‌హారిస్ ఉన్నత గౌరవపట్టాను ముఖ్యమంత్రి శ్రీ జనార్దన్ రెడ్డికి బహూకరించారు. ఈ సమావేశంలో నెల్లూరు శాసనసభ్యుడు శ్రీ జె.కె.రెడ్డి పాల్గొన్నారు. వేలాది మంది రోటరీ సభ్యులు ప్రజలు హాజరయ్యారు.

నీరు ఇల్లు మెరుగు
విద్య వినయం మెరుగు

వారం-వర్జ్యం

సోమవారం 21-1-1991

వర్జ్యం ప. 10-06 ఉ.భా. రా.3-49 వ. వ. 1-16 నుండి 2-53 వరకు.

కరాటే శిక్షణ తరగతులు

ఆదిల్, జనవరి 20:

ఉత్సాహవంతులైన యువతీ యువకులకు కరాటేలో ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు బ్లాక్‌బెల్టు గ్రహీత శ్రీ నాయని బుచ్చిరెడ్డి తెలిపారు. ఇట్టి ఉచిత శిక్షణా తరగతులను గోల్నాక ఉమామహేశ్వర ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రతి సోమ, బుధ, శుక్ర వారాలలో సాయంత్రం ఆరుగంటల నుండి ఎనిమిది వరకు శిక్షణా తరగతులు జరుగుతాయని ఆయన చెప్పారు.

ఇట్టి ఉచిత శిక్షణా తరగతులను మూడు నెలలపాటు నిర్వహిస్తామని శ్రీ బుచ్చిరెడ్డి తెలిపారు. ఇదే కాకుండా పట్టుదల ఉన్నవారికి 'నాన్‌చాక్' త్రిప్పడం కూడా నేర్పుతామని ఆయన వివరించారు. ఇట్టి అవకాశాన్ని ఉత్సాహవంతులైన వారు ఉపయోగించుకొని ఆత్మరక్షణ కొరకై కరాటే నేర్చుకోవలసిందిగా శ్రీ బుచ్చిరెడ్డి పిలుపునిచ్చారు.

21న చార్మినార్‌వద్ద బాధితులసమస్యలపై కమిటీపరిశీలన

హైదరాబాద్, జనవరి 20:

ఇటీవలి మతకలహాలలో దుకాణాలకు, ఆస్తులకు వాటిల్లిన నష్టాలు వివరంగా మదింపుచేయడానికి చార్మినార్ మండల రెవెన్యూ కార్యాలయాన్ని కమిటీసభ్యులు సందర్శిస్తారని కలెక్టర్ శ్రీ మొహంతి ప్రకటించారు. బాధితుల విన్నపాలు పరిశీలిస్తారు.

కరసేవ విమర్శ ఖండన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 20:

జంటనగరాల్లో మతసామరస్యాన్ని కోరుతూ నగర పోలీస్‌కమీషనర్ విడుదల చేసిన "పోస్టర్"లలో 'కరసేవ'ని విమర్శించడాన్ని భారతీయజనతాపార్టీ కార్పొరేటర్ ఎం.నందరాజ్‌గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఈ విధంగా కరసేవే మతకల్లోలాలు రేపిందనే తప్పుడు ప్రచారానికి పోలీసు అధికారులే పాల్పడితే శాంతిభద్రతలు ఎలా ఉంటాయని ఆయన అన్నారు.

త్యాగరాయగానసభ

హైదరాబాద్, జనవరి 20:

శ్రీ త్యాగరాయగానసభ సర్వసభ్య సమావేశం ఫిబ్రవరి 24వతేదిన శ్రీ త్యాగరాయగానసభ ఆవరణలో జరుగుతుంది. అదేరోజున సభ పాలకవర్గ ఎన్నికలు కూడా జరుగగలవు. సభ్యులు అందరు తమ తమ చిరునామాలలో ఏవైనా మార్పులు వున్నచో వాటి వివరములు సభ కార్యాలయములో తెలియచేయవలసినదిగా సభ కార్యదర్శి శ్రీ ఆర్.శ్యామసుందర్ కోరుతున్నారు.

మహావీర్ వైద్యపరిశోధనా కేంద్రం

హైదరాబాద్, జనవరి 20:

భగవాన్ మహావీర్ మెడికల్ రిసెర్చి సెంటరుకు విరాళాలుగా అందే మొత్తాలను పూర్తిగా ఆదాయపున్ను నుంచి మినహాయిస్తున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ ప్రకటించిందని ఆనువత్రి సూచరింటెండెంట్ తెలిపారు.

నగర దర్శనం

యువనృత్యోత్సవాలలో రాణించిన రాజ్‌కుమార్

హైదరాబాద్, జనవరి 20:

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన యువ నృత్యోత్సవాల సందర్భంలో చివరిరోజున, నృత్యప్రదర్శనలో పాల్గొన హైదరాబాద్ కూచిపూడి నృత్య కళాకారుడు శ్రీ కె.రాజకుమార్, వినాయకగీతం, ఆనందభైరవగీతం, కమలలోచన, బాలగోపాలతరంగం మొదలైన అంశాలను ప్రదర్శించి శ్లేక్షక మన్ననలు పొందారు. వీరి నృత్య రూపాలకు, నట్టువాంగం శ్రీ పసుమర్తి శేషబాబు నిర్వహించగా, మృదంగం శ్రీ ఎన్. సోమయాజులు, వయోలిన్ తంపెల్ల సూర్యనారాయణ రావు, వేణుగానం శ్రీ సి.ఎం.మురహరి రావు, గాత్రం శ్రీ శేషు నిర్వహించి సహకరించారు. తాను కూచిపూడి నృత్య అభిమాననై, తన మొదటి గురువైన శ్రీ డి.దూరైరాజ్‌పిల్లై దగ్గర నృత్యం అభ్యసించానని, గురువుగారితో కలిసి అనేక ప్రాంతాలలో అనేక నృత్య ప్రదర్శనలిచ్చానని శ్రీ రాజ్‌కుమార్ తెలిపారు.

తన రెండవగురువైన శ్రీ వాహిద్ అలీబెగ్ దగ్గర 'దర్‌వాజ్‌కోల్‌దేవ్' భరిస్కార్ అనే నృత్యరూపకాలను నేర్చుకున్నానని, మూడవ గురువైన శ్రీమతి ఆర్.ప్రసన్నరాణి నేతృత్వంలో కూచిపూడి సర్టిఫికెట్‌కోర్సు పూర్తి చేశానని ప్రస్తుతం శ్రీ పసుమర్తి శేషబాబు శిష్యరికంలో డిప్లొమా కోర్సు చేస్తున్నానని శ్రీ రాజ్‌కుమార్ తెలిపారు. శ్రీ ఆర్.గోపాలరావు, శ్రీ పై.యాదగిరి శిష్యరికంలో కథక్, జానపదనృత్యాలు అభ్యసించినట్లు అనేక టి.వి ప్రోగ్రాములు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. తాను రాష్ట్ర ప్రభుత్వ స్కాలర్‌షిప్ పొందుతూ కూచిపూడి నృత్యరూపకాలను అభ్యసిస్తున్నట్లు ఆయన తెలిపారు.

స్వాతంత్ర్యయోధులు సెక్యులర్ భావాలతో సంఘటితం కావాలి

హైదరాబాద్, జనవరి 20:

ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య సమరయోధులసంస్థ కార్యవర్గ సమావేశం సంజీవ రెడ్డినగర్‌లో శ్రీ ఎమ్.వి.ఆర్. ఆచార్యుల గృహంలో నిర్వహించారు. శ్రీ ఎమ్.ఎస్. రాజలింగం అధ్యక్షత వహించారు.ఐదు గంటలసేపు సమగ్రంగా చర్చించినపిదప వివిధ తీర్మానములు అంగీకరించబడినవి. దేశ పరిస్థితులపై జరిగిన చర్చలో కాశ్మీరు, పంజాబ్ అస్సామ్ రాష్ట్రాలలో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఎన్నికలు నిర్వహించుటకు ముందు, హింసకు దౌర్జన్యానికి తావులేకుండా ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకొనుటకు అనువైన వాతావరణం కల్పించాలని సంస్థ అభిప్రాయపడింది. మత సామరస్య పరిరక్షణను చర్చిస్తూ స్వాతంత్ర సమరయోధులు మత రాజకీయ ధోరణులకు అతీతంగా ఉన్న సెక్యులర్ భావాలతో సమీకృతం కావాలని, దాని కొరకు కృషి చేయాలని సంస్థ కోరింది. శాంతి సంఘాలు ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసింది. దీనికి తోడుగా న్యాయమూర్తులచే విచారణ జరిపి మత విద్వేషాలకు బాధ్యులైనవారిని గుర్తించి వారిని శిక్షించాలని సంస్థ భావించింది. ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనావేస్తూ పరిస్థితి విషమించకముందే శాంతిభద్రతలకు తోడ్పడునట్లుగా ప్రభుత్వం చర్చలు జరపాలని తీర్మానించారు.

స్వాతంత్ర్య సమరయోధులు ప్రవర్తనా నియమావళిని రూపొందించుకోవాలని సూచించారు. ప్రజల నివాసస్థలములో పూడా తక్షణమే పరిశ్రమలను నిషేధించాలని ఈ విషయంలో మున్సిపాలిటీ వారి నిర్లక్ష్యవైఖరిని నిరసిస్తూ సంస్థ తమ ఆందోళనను వ్యక్తం చేసింది.

'వందేమాతరం' తో ప్రారంభమైన కార్యవర్గ సమావేశం శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రగతివర్తంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ వారి అడుగుజాడలలో నడుస్తూ దేశసేవ చేయాలని సంస్థ తీర్మానించింది.

ఈ సమావేశంలో శ్రీ మాడల వీరభద్రరావు, శ్రీ అడునుమల్లి కృష్ణమూర్తి, ఆచార్య, శ్రీ కాశీవాద్, శ్రీ అక్బర్ హుస్సేన్, మాజీ శాసనసభ్యులు శ్రీ జగపతిరావు, శ్రీ పెనిశెట్టి వెంకటేశ్వరరావు, శ్రీ అంబదాసు, శ్రీ ఆర్. జగదీష్, శ్రీ ఎస్.వి.కె. ప్రసాద్ శ్రీ కె. హనుమంతరావు, వి.జి. శేఖర్, శ్రీమతి సూర్యదేవర రాజ్యలక్ష్మీదేవి ప్రభృతులు పాల్గొన్నారు.

శ్రీ నర్రా మాధవరావు ధన్యవాద సమర్పణతో సమావేశం ముగిసింది.

26న ఉద్యానప్రదర్శన

హైదరాబాద్, జనవరి 20:

పబ్లిక్‌గార్డెన్స్ నందు రాష్ట్రప్రభుత్వ ఉద్యానశాఖ ఆధ్వర్యంలో అగ్రి- హార్టికల్చరల్ సొసైటి 26, 27లలో సహకారంతో ఉద్యాన ప్రదర్శన నిర్వహించబడుతుంది. ఈ ప్రదర్శనలో కూరగాయలు, పండ్లు, పూలు ప్రదర్శిస్తారు. ఉత్తమమైనవిగా ఎన్నుకొన్నవాటికి సర్టిఫికేట్లతో బాటు బహుమతులు కూడా ఇవ్వబడును. ఈ ప్రదర్శనలో పండ్లు, కూరగాయలు ప్రదర్శించడమేగాక వాటితో తయారు చేసే జామ్, జెల్లి, జ్యూస్ మొదలగునవి కూడా ప్రదర్శిస్తారు. అంతేగాక లాండ్‌స్కేపింగ్, బొనాపాయి, వివిధరకాల కట్‌ఫ్లవర్ ప్రదర్శన మొదలైనవి కూడా వుంటాయి. ఎగ్జిబిట్స్ ప్రదర్శించదలచినవారు జనవరి 25వ తారీఖున మధ్యాహ్నం 2గం.ల నుంచి 8గం.ల వరకు నిర్ణీతస్థలములో ఏర్పాటు చేయవచ్చును. పండ్లు, కూరగాయలు, పూలు పండించేవారు ఇతరసంస్థలు ఈ ప్రదర్శనలో విరివిగా పాల్గొని ప్రదర్శనను జయప్రదం చేయుగలరని దీనిని గురించి ఇతర వివరములు కోరువారు దగ్గరలోవున్న ఉద్యానాధికారినిగాని, ఉద్యాన సహాయ సంచాలకులవారిని గాని, ఉద్యానవన ఉపసంచాలకులు, పబ్లిక్‌గార్డెన్స్ ఉద్యాన సంచాలకులు, పబ్లిక్‌గార్డెన్స్, హైదరాబాద్‌వారినిగాని అగ్రిహార్టి కల్చరల్ సొసైటి, పబ్లిక్‌గార్డెన్స్ వారినిగాని సంప్రదించవలసిందిగా ఉద్యానసంచాలకులు కోరుతున్నారు.

పాతబస్తీ అభివృద్ధికి రు.25కోట్లు విడుదలచేయాలి

హైదరాబాద్, జనవరి 20:

పాతబస్తీ బహుముఖ అభివృద్ధికి రు.25 కోట్లు విడుదలచేయాలని ముఖ్యమంత్రికి యువసంఘర్షణసమితి అధ్యక్షులు శ్రీ విజయానందరావు విజ్ఞప్తిచేశారు. అన్ని విషయాలలోను ఈ ప్రాంతం చాలా వెనుకబడివుందని తెలిపారు. ఈ కారణంగానే తరచు అల్లర్లు జరుగుతున్నవని పేర్కొన్నారు.

సంఘవిద్రోహశక్తులను నగరం నుంచి వెళ్లగొట్టాలని, కల్లోలబాధితులకు పునరావాసం ఉపాధి కల్పించాలని సూచించారు. బలహీనవర్గాలకు రక్షణనివ్వాలన్నారు.

గాంధి ఆసుపత్రికి 'నెబ్యులైజర్' బహుకరణ

హైదరాబాదు, జనవరి 20:

ఉబ్బసపు రోగులకు ఉపయోగపడే సాధనం 'నెబ్యులైజర్'ను 'సిప్లా'సంస్థ యీ నెల 15న గాంధి ఆసుపత్రికి బహుకరించారు. 'అస్తాలిన్ ఇన్‌హిలర్' తయారీలో ప్రముఖసంస్థగా 'సిప్లా' పేరు గాంచింది.

'సిప్లా' రీజినల్ మేనేజరు శ్రీ ఎ. అలెగ్జాండరు గాంధీ ఆసుపత్రి మెడిసిన్ విభాగం అధికారి శ్రీ బాలకృష్ణారెడ్డికి యీ సాధనాన్ని అందజేశారు.

పంచాయతీరాజ్ ఉద్యోగులసంఘం కార్యవర్గం

హైదరాబాద్, జనవరి 20:

టిప్‌ఇంజినీర్ కార్యాలయంలో పంచాయతీరాజ్ విభాగం ఉద్యోగులసంఘం ఎన్నికలు గత గురువారంనాడు జరిగాయి. కార్యవర్గంలో అధ్యక్షునిగా శ్రీ జి. హనుమంతరావు, ఉపాధ్యక్షునిగా శ్రీ షేక్‌మదర్, ప్రధానకార్యదర్శిగా శ్రీ ఎ.కిషన్‌రావు, సంయుక్తకార్యదర్శిగా శ్రీ సి.రాధాకృష్ణారావు, నిర్వాహక కార్యదర్శిగా శ్రీ టి.చంద్రశేఖర్, ట్రెజరర్‌గా శ్రీ వి.అప్పారావు ఎన్నికయ్యారు. వీరితోపాటు పదకొండుమంది సభ్యులను, కార్యవర్గసభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలు శ్రీ కె.వి.కె. సుబ్రమణ్యం ఆధ్వర్యంలో నిర్వహించారు.

టి.సత్తయ్య.

కాల్పులకుగురైన సత్తయ్యకు న్యాయం శూన్యం

డిసెంబర్‌లో జరిగిన పాతనగరం విధ్వంసకాండలో పోలీసులు జరిపిన కాల్పులకు తాను తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నానని, దెబ్బలు తగిలినవారికి ప్రభుత్వం 10వేల రూపాయలు ప్రకటించిందని, ఇంతవరకు తనకు ఎలాంటి న్యాయం జరగలేదని సత్తయ్య వాపోతూ తనకు సహాయం అందించాలని విజ్ఞప్తి చేశాడు.

ఎం.ఐ.ఎం. నివాదాలకు యూత్‌కాంగ్రెస్ నిరసన

హైదరాబాద్, జనవరి 20:

యువజనకాంగ్రెస్‌నాయకులు యీనెల 16న పాతబస్తీలో పర్యటిస్తుండగా ఎం.ఐ.ఎం. కార్యకర్తలు 25మంది నివాదాలు చేయడాన్ని యూత్‌కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా గర్హించారు. శ్రీ సుధీర్‌కుమార్‌ను అపఖ్యాతిపాలు చేయడమే యీ ప్రదర్శకుల లక్ష్యంగా విమర్శించారు.

శ్రీ మర్రిచెన్నారెడ్డి, శ్రీ హసీం యీ ఎం.ఐ.ఎం.తో కుమ్మక్కు అయినట్లు వారు ఆరోపించారు.

ప్రభుత్వసిబ్బందికి గచ్చిబౌలివద్ద వేయిఎకరాలు కేటాయించాలి

హైదరాబాద్, జనవరి 20:

జంటనగరాల ప్రభుత్వసిబ్బందికి గచ్చిబౌలివద్ద వేయిఎకరాల భూమిని వినాస్వగృహాల కోసం కేటాయించవలసిందిగా ముఖ్యమంత్రికి టి.ఎన్.జి.ఒ. యూనియన్ నాయకులు శ్రీ రాజమల్లయ్య, శ్రీ జగదీశ్ విజ్ఞప్తి చేశారు. శ్రీ స్వామినాథం యిందుకు కృషిచేయాలని కోరారు.

గ్రామీణమహిళలకు ఆదాయంచూపే పథకం

హైదరాబాదు, జనవరి 20:

గ్రామీణ మహిళలకు ఆదాయం చూపగల కార్యక్రమాలు వివరించే నిమిత్తం ఒక అంతర్జాతీయ శిక్షణ శిబిరం యీనెల 21 నుంచి నిర్వహిస్తారు. శ్రీమతి సుమన్ కృష్ణ కాంత్ ప్రారంభం చేస్తారు. రాజేంద్రనగరులోని గ్రామీణాభివృద్ధి సంస్థ దీనిని నిర్వహిస్తుంది. 8 దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొంటారు.

ప్రగతిపథంలోపయనిస్తున్న వరంగల్ జిల్లా

హన్మకొండ, జనవరి 20:

జిల్లాలో అనేక ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు 1987 నుండి ఇప్పటి వరకు 28 కోట్ల 42 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు వంగా సుదర్శన్‌రెడ్డి విలేఖరుల సమావేశంలో వివరించారు.

జాతీయ గ్రామీణ ఉపాధికల్పన పథకం క్రింద రెండేళ్ళకాలంలో 4 కోట్ల 26 లక్షల 55 వేల రూపాయిలు ఖర్చు చేసి 507 పాఠశాల భవనాలు 216 ఇతర భవనాలు 150 రూపాయల్లు పి.డి. పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామీణ భూరహిత ఉపాధి పథకం క్రింద కోటి 90 లక్షల 87 వేలతో 297 పాఠశాల భవనాలు 264 రూపాయల్లు, 57 పి.డి. పనులు నిర్వహించినట్లు కూడ ఆయన చెప్పారు.

రక్షిత మంచినీటి సరఫరా పథకం క్రింద 13 కోట్ల 34 లక్షల 44 వేల రూపాయిలు విడుదలకాగా అంతకంటే ఎక్కువ 4 కోట్ల 20 లక్షల 93 వేల రూపాయిలు ఖర్చు చేసి 289 మంచినీటి పథకాలు పూర్తిచేసినట్లు తెలిపారు. అధ్వనంగా ఖర్చు చేసిన,నిధులు జడ్.పి.పి. సహకార నిధుల నుంచి వినియోగించినట్లు తెలిపారు.

బోర్‌వెల్స్ ఏర్పాటు చేయడానికి కేవలం 14 లక్షల 69 వేల రూపాయలు మాత్రమే విడుదల కాగా ప్రజాప్రయోజనార్థం కోటి 6 లక్షల 80 వేల రూపాయలు వెచ్చించడం జరిగిందని ఈ అదనపు నిధులు సాధారణనిధుల నుంచి సమీకరించినట్లు తెలిపారు.

జవహర్ రోజ్‌గార్ యోజన పథకం కింద 89-90 సంవత్సరంలో విడుదలైన 80 శాతం గ్రాంటుల్లు విడుకోట్ల 79 లక్షల 73 వేల రూపాయల్లో 6 కోట్ల 27 లక్షల 89 వేల రూపాయలు ఖర్చు చేసి మూడువేల 846 పనులు పూర్తి చేశామని తెలిపారు. ఇదే పథకం క్రింద 20 శాతం జడ్.పి నిధులయిన కోటి 54 లక్షల రూపాయల్లో 42 లక్షల రూపాయలు ఖర్చు చేసి అసంపూర్తిగా ఉన్న 406 పాఠశాల భవనాలు, ఇతర భవనాలు పూర్తి చేసినట్లు సుదర్శన్‌రెడ్డి వివరించారు.

1990-91 సంవత్సరంలో జవహర్ రోజ్‌గార్ యోజన కింద 80 శాతం విడుదలైన మొదటి విడత గ్రాంటు 2 కోట్ల 89 లక్షల 30 వేలు కాగా అందులో 2 కోట్ల 78 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు శ్రీ సుదర్శన్‌రెడ్డి చెప్పారు.

జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్ వెల్లడి

స్కోర్ కార్యాలయం ముందు రైతుల ధర్నా

జోగిపేట, జనవరి 20:(నవవార్త)

మెదక్‌జిల్లా అల్లాదుర్గం మండలానికి విద్యుత్ అందించడంలో 'స్కోర్' అధికారులు ఘోరంగా విఫలమైనందుకు నిరసనగా సోమవారం రైతులు మండలకేంద్రమైన అల్లాదుర్గంలో ఊరేగింపు జరిపి స్కోర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఎం. ఆర్.ఓ.కు, స్కోర్ అధికారికి సమర్పించిన వినతిపత్రంలో అల్లాదుర్గంలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ లేక లోవోల్టేజీవచ్చి మోటారు పంపు సెట్లు కాలిపోతున్నందున, కొత్తట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని, పంటలకు నక్రమంగా నీరు అందక రైతులు అనేక ఇబ్బందులు నెదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇకనైన ఈ సమస్యను స్కోర్ అధికారులు పరిష్కరించకపోతే రిలే నిరాహారదీక్షలు ప్రారంభిస్తామని వారు హెచ్చరించారు.

కరెంట్ కోత: రైతుల ఆందోళన

కరెంట్‌కోత ఏర్పడినప్పుడు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం కొన్ని గంటలపాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగేది. కాని ఇపుడు విద్యుత్ ఎప్పుడువస్తాందో, ఎప్పుడుపోతాందో తెలియని పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు. అందోలు, పులుకల్, అల్లాదుర్గం, రేగోడ్, పెద్దశంకరంపేట, టేక్మాల్, పాపన్నపేట మండలాలలోని గ్రామాలలో మధ్య రాత్రి బంటీగంటకు పోయిన కరెంట్ మరునటిరోజు మధ్యాహ్నం వరకు ఉండడం లేదు. దీనివల్ల వ్యవసాయబావులవద్ద సాగుచేస్తున్న రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కరెంట్‌రాగానే అన్ని వ్యవసాయపు పంపుసెట్లు పనిచేయటంలో ట్రాన్స్‌ఫార్మర్‌పై అధికమొత్తంలో భారం పడుతుంది. గత రెండు సంవత్సరాల క్రితం టేక్మాల్‌కు మంజూరైన ట్రాన్స్‌ఫార్మర్ ఎప్పుడు ఏర్పాటవుతుందో గాని మాప్రతుకులు ఇప్పుడే తెల్లవారుతున్నాయని రైతులు ఆవేదనతో అంటున్నారు.

టేక్మాల్ గ్రామపంచాయతీ సుమారు 60 వేల రూపాయలు స్కోర్ బోర్డుకు బాకీ ఉన్నట్లు చెబుతున్నారు. ఈ 60 వేల రూపాయల్లో కనీసం 20 వేల రూపాయలైన చెల్లిస్తే మరో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పరచగలమని తెలుపుతున్నట్లు తెలుస్తోంది. నవంబర్ నెలలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌పై భారం పడడంతో ట్రాన్స్‌ఫార్మర్ చెడిపోగా సుమారు 10 రోజులపాటు కరెంటు సరఫరాయే లేకపోవడంతో టేక్మాల్‌లోని యువకులు, రైతులు అట్టుడికిపోయి ధర్నాలు, బంద్‌లు నిర్వహించారు.

రాజకీయవత్తిడితో పెద్దశంకరంపేటలో నాలుగు ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేశారని, టేక్మాల్ మరో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయమంటే ఎవో బాకీలున్నాయని చెబుతున్నారని, స్కోర్ వినియోగదారులకు ఎంతో ఇబ్బందికలిగిస్తున్నారని ఎడుమండలాల వినియోగదారులు వాపోతున్నారు. విద్యుత్‌కొతను ఎత్తివేయాలని రైతులు కోరుతున్నారు. స్కోర్ ఛైర్మన్, డైరక్టర్లు తోక్యం చేసుకోవలసిన అవసరం అనన్నమైందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

టి.వెంకారెడ్డికి అభినందనసభ

హైదరాబాద్, జనవరి 20:

సంగారెడ్డి జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరములో పాఠశాల డైరక్టరుగా సమర్థవంతముగా తమ బాధ్యతలు నిర్వర్తించి, ఉన్నతవిద్యాశాఖ డైరక్టరుగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పంచాయతీరాజ్ ఉపాధ్యాయసంఘం ఆధ్వర్యంలో 20 ఉదయం అభినందనసభ ఏర్పాటుచేసి అందులో ఘనంగా సన్మానించనున్నట్లు పంచాయతీరాజ్ ఉపాధ్యాయసంఘం అధ్యక్షులు శ్రీ బి. మోహన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి శ్రీ పి.మధాకర్‌రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలియచేశారు.

ఈ సమావేశానికి పాఠశాల విద్యాడైరక్టర్ శ్రీ కె.వెంకటయ్య ముఖ్య అతిథిగా పాల్గొనుచున్నారు.

ప్రభుత్వం కనికరించని అభాగ్యులు

హైదరాబాద్, జనవరి 20:

ఇటీవల పాతనగరంలో జరిగిన విధ్వంసకాండలో వందలాదిమంది అన్నులు ధ్వంసం కాగా, ప్రభుత్వం అన్నులు కోల్పోయినవారికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు మా పరిస్థితిని పట్టించుకోలేదని, పాతనగరం జహనుమాలో షమా టాకీసువద్దగల మిలన్ హేర్‌కటింగ్ సెలూన్ యజమాని ఎం.శంకరయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. డిసెంబర్ 7న జరిగిన విధ్వంసంలో తన హేర్‌కటింగ్ సెలూన్‌పై దాడిచేసి పూర్తిగా ధ్వంసంచేసారని, తన బ్రతుకుతెరువైన ఆ దుకాణం తిరిగి తెరవడానికి తనకు ఆర్థికశక్తి లేదని తన కుటుంబం పస్తులుంటున్నదని ప్రభుత్వం వెంటనే ప్రకటించినవిధంగా తమకు నష్టపరిహారం అందచేయాలని శంకరయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే షమా టాకీసు ప్రక్కనున్న లేటెస్ట్ హేర్‌డ్రెసర్స్ యజమాని కె.రాజ్‌కుమార్ తనకు కూడా ఆనాటి విధ్వంసకాండలో పూర్తిగా ధ్వంసమైనదని దాదాపు 35వేల రూపాయల విలువైన పరికరాలు ధ్వంసానికి గురైనాయని ప్రభుత్వం వెంటనే తనకు నష్టపరిహారం అందివ్వాలని తనకు బ్రతుకుతెరువు ఆ దుకాణమేనని అతను అభ్యర్థిస్తున్నాడు.

అన్నలూ! మా మొర ఆలకించండి!

నిర్మల, జనవరి 20:

గత ఎన్నికలలో నిర్మల్‌పట్టణానికి చెందిన జీవులను రాజకీయ అభ్యర్థులు ఎన్నికల ప్రచారానికి వాడుకోగా వాటిని తీవ్రవాదులు తగులబెట్టారు. డ్రైవర్లతో మీరు ఏ రాజకీయపార్టీ అభ్యర్థి కిరాయికి వాడుకొన్నాడో అతను మీకు నష్టపరిహారం చెల్లిస్తారని తీవ్రవాదులు చెప్పారు. కాని నష్టపోయిన డ్రైవర్లు దిక్కుతోచక వారిచుట్టూ తిరిగినా ఇంతవరకు నష్టపరిహారం చెల్లించలేదని ప్రేమ్‌నాథ్ మనోహర్ ఇతరులు సంయుక్తప్రకటనలో తెలిపారు.

నష్టపరిహారం చెల్లించలేదు కాబట్టి వెంటనే చెల్లించేవిధంగా ఏర్పాట్లు చేయాలని వారు 'అన్నలకు' విజ్ఞప్తి చేశారు.

శివరాత్రిఉత్సవాలకోసం శ్రీశైలంలోభారిఏర్పాట్లు

కర్నూల్, జనవరి 20: (న.వా):

శ్రీశైలమహాక్షేత్రములో ఫిబ్రవరి10వ తేది నుండి 16 వరకు జరుగుతున్న శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి శివరాత్రి మహోత్సవాలసందర్భంగా విస్తృతఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సలహా కమిటీలో చేయవలసిన ఏర్పాట్ల గురించి తగు నిర్ణయాలు తీసుకున్నారు. బస్సు ప్రయాణీకుల భద్రతఏర్పాట్లు ఘాట్ రోడ్ ప్రాంతంలో కర్నూలువైపు నుండి, నన్నూరువైపు నుండి బస్సులను జట్టు జట్టుగా తగు పోలీసుబందోబస్తుతో నడుపుతూరని క్షేత్రప్రాంతం లిడిగాలగట్టు వద్ద అవసరమగు భద్రతా ఏర్పాట్లు చేస్తారని అగ్నిమాపకదళాలను నేలకొల్పటం విద్యుచ్ఛక్తి అవరోధనివారణకు జనరేటర్ల సౌకర్యం, అన్నివేళల నీరు, పాలు యితర అవసరసామాగ్రి సరఫరా నక్రమంగా జరుగుఏర్పాట్లు చేస్తున్నారు. యాత్రికుల సౌకర్యార్థం తగు చికిత్సాసౌకర్యాలను పారిశుధ్య ఏర్పాట్లను ఆరోగ్యశాఖ వారు నిర్వహిస్తారు. మహబూబ్‌నగర్, ఒంగోలు కర్నూలు జిల్లాల వైద్యశాఖ వారివారి పరిధిలోపై సౌకర్యాలను సమకూర్చుతారు. కలరా నిరోధకటీకాలు వేయుటకు శిబిరాలు ఏర్పాటు చేస్తారు. యాత్రికుల రద్దిని దృష్టిలో పెట్టుకొని కర్నూలు, నంద్యాల, ఎమ్మిగనూరు మహానంది, ఆదోని, రాయచూరు, హైదరాబాద్, విశాఖపట్నం, గుంటూరు, ఒంగోలు మొదలగు ప్రాంతాల యాత్రికుల సౌకర్యార్థం అదనంగా 200ల బస్సులను నడిపించుటకు ఆర్.టి.సి. ఏర్పాటు చేస్తుంది. శ్రీశైలం నుండి పాతాళగంగ నున్నపెంట ప్రాంతాలకు విడివిడిగా రవాణా సౌకర్యం నిర్వహిస్తారు. ఈ ఉత్సవదినాలలో జిల్లా సమాచారశాఖవారు సాంస్కృతిక కార్యక్రమాలు చలనచిత్రప్రదర్శనలు, ఛాయాచిత్ర ప్రదర్శనలు నిర్వహిస్తారు. ప్రత్యేకంగా ఈ సంవత్సరం ఈ ఉత్సవాలలో అక్షరాస్యతా ఉద్యమం గురించి ముమ్మురప్రచారకార్యక్రమం నిర్వహిస్తారు.

ఇటీవల కడప పర్యాటనకు వచ్చిన రాష్ట్ర విద్యుత్‌శాఖా మంత్రి డా.జి.యల్. నరేంద్రరెడ్డికి సన్మాన కార్యక్రమం జరిపారు. చిత్రంలో కడప శాసనసభ్యుడు, శ్రీ శివానందరెడ్డి పొద్దుటూరు శాసనసభ్యుడు, శ్రీ వరదరాజులరెడ్డి, రాయచోటి శాసనసభ్యుడు, శ్రీ నాగిరెడ్డి, జిల్లాకలెక్టర్ శ్రీ ఎ.శ.ఫరిదా.

దినఫలం

సోమవారం
21-1-1991
గంటలపంచాంగం

శ్రీ ప్రమోదనామ సం. మాఘమాసం, శు.పంచమి: సోమవారం.

1991వ సంవత్సరము జనవరి 21, సోమవారం సోమ: శు. పంచమి, వ.10-06. ఉ.భాద్ర: రా.3-49, వర్జ్యం: వ.1-16 మొదలు 2-53 వరకు.

1991వ సంవత్సరం జనవరి 22, మంగళవారం,మంగళ శు.షష్ఠి వ.9-36. రేవతి: రా.3-33. వర్జ్యం వ.3-41 మొదలు 5-16 వరకు.

మేషం: కళా, సాహితీరంగానుకూలత. ఆదాయవృద్ధి. వాహనసౌకర్యానకు అస్కారం. బంధుమిత్ర సమాగమం. వ్యవహారరీత్యా అనుకూలం.

వృషభం: రాజకీయవాదులకు మేలు. ఆరోగ్యవృద్ధి. కార్యానుకూలత. ఇష్టబంధు సమాగమం. దూరప్రాంతాల నుండి బంధువులు రాగలరు.

మిధునం: ధనలోపంలేదు. కార్యలోపం వుండరాదు. మిత్రవర్గంతో జాగ్రత్తగా సంచరించాలి. శుభసమయమే. కార్యానుకూలం.

కర్కాటకం: ధనలోపంలేదు. అధికారుల గౌరవమున్నది. విలువైన వస్తువులు సేకరించుకోగలుగుతారు. ఆదాయలోపంలేదు.

సింహం: ఇష్టబంధుసమాగమం. వ్యవహారరీత్యా మేలైన సమయం. ఉద్యోగమందున్నవారికి అభివృద్ధికరమైన మార్పు రావచ్చు.

కన్య: ఆదాయమున్నది. అంతకు మించిన ఖర్చులు కూడా లేకపోలేదు. కళారంగాన అభివృద్ధి ఏర్పడుట గమనించదగిన అంశం.

తుల: దినమంతా మేలు. ఏనాడో అందవలసిన సైకం అందటం, కార్యరంగానుకూలత, సూతన మిత్రసమాగమం.

వృశ్చికం: అభివృద్ధికరమైన మార్పురావచ్చు. 'శని' ఆశీస్సులున్నాయి. చిత్రరంగాన వృద్ధి. ధనవంతుల పరిచయం. అన్ని విధాలమేలే.

ధనుస్సు: వృద్ధికరమైన మార్పురానున్నది.

కవిత్వం పరమావధి ఏమిటి?

బహుశా ఈ ప్రశ్నకు ఇంతకు ముందు భిన్న దృక్పథాల్లో సమాధానాలు వచ్చి వుండవచ్చు. అయితే ఇప్పుడీ ప్రశ్ననేను వేయడంలోని ఔచిత్యం ఏమిటని మీరడగవచ్చు?

నాగరికతా వ్యామోహంలో విచ్చలవిడి, విశృంఖత్వం పెచ్చు పెరిగి పోయినవుడు తొలుచున్న ప్రశ్నే నా ప్రశ్న కూడ.

కవిత్వం పరమావధి ఏమిటి??

నా దృష్టిలో కవిత్వం రాసే వ్యక్తుల్ని మూడు రకాలుగా విభజించవచ్చుగా. వీళ్ళనిస్తే మూడు వర్గాలుగా [illegible] చూస్తాను.

ఆత్మ సంతృప్తి కోసం కవిత్వం రాసుకునే వాళ్ళు.

వీళ్ళకి సమాజాన్ని ఉద్ధరించాలని కాని, సామాజిక చైతన్యాన్ని తీసుకు రావాలని కాని మరేమీ లేదు. వీళ్ళ కవిత్వం వల్ల భళా అనాలి కాని సమాజానికి కాని నష్టంలేదు.

ఇక రెండవ రకం -

పండగలకీ, పబ్బాలకీ కవిత్వం రాసే వాళ్ళు

ఉగాదికీ, సంక్రాంతికీ అటువంటివి సమస్యలనూ, పత్రికల్లోనూ కనిపించే వీళ్ళు వీళ్ళు! వీళ్ళను పెద్దగా పట్టించుకోవలసిన అవసరం లేదు. ఎం చేతంటే

"అదేమిటిరా సుబ్బా
కాళీ తిర్నాయిలు డబ్బా'

లాంటి వాక్యాలు రాసి వాటిని [illegible] తల పగుల కొట్టుకుంటూ తమ లోకంలో తాముండి పోతారు. మా దృష్టిలో వీళ్ళు నిరుపయోగులు.

వీళ్ళవల్లా మనకే యిబ్బందులేదు.

ఇప్పుడు నేను చెప్పాలనుకున్నదేమూడవ వర్గాన్ని గురించే-

వీళ్ళు అభ్యుదయాన్నీ, సామాజికతత్వాన్నీ పల్లె పేస్తుంటారు. సంస్కరణలు పలంటారు సంఘం మారి పోవాలంటారు. స్వంత కావాలంటారు. సాహిత్యం సమాజాన్ని మారుస్తుందంటారు. రష్యా విప్లవం కేవలం సాహిత్యం వల్లే వచ్చిందంటారు.

నిజమే. వీరి అభిప్రాయాలూ, వాలు గౌరవించదగ్గవే-

అయితే ప్రజా చైతన్య., ప్రజా విప్లవ మ్లరేదన్నా

కానివ్వండి. ఆ సాహిత్యం ప్రజలకు హితమైనప్పుడే అదే సాధ్యమవుతుంది.

అంటే

అంచెలంచెలుగా పరిణామం చెంది కవిత్వం ప్రబందం స్థాయినుంచి నేటి ఆధునిక స్థాయి వరకు మహోన్నతమైన స్థానాన్ని సాధించిం. కాదనడం లేదు.

అయితే ఈ కవిత్వం ప్ర[illegible] ఎంత వరకూ పనికువుంది?

[illegible]?

అసలు కవిత్వం అంటే ఏమిటి? 'ఆవేశం అనుబంధనా[illegible] హృదయపు లోతుల నుండి ఉప్పొంగి వచ్చేదీ కవిత్వం' అన్నారు వర్డ్సు వర్తు. ఆ స్పందన, ఆవేశం (HOSTILE) కవి[illegible] మాటల సంగీతం, మాత్రమే చాలవు [illegible] కవిత్వం అల్లటం?' అంటారు వుల్లర్ మ[illegible] (OBSERVER) కావాలి. కవి ప్రజల చైతన్యంతో జాతికి ఉపయుక్తమైన కవిత్వం అందివ్వగలుగుతారు. కవిత్వం ద్వారా సామాజిక చైతన్యం కలుగుతుంది. సామాజిక చైతన్యం అంటే ఏ జాతి చరిత్రనైనా మార్చగలిగి వుండే అంటారు మరి కొందరు.

సమాజం మారుతోంది. మారుతున్న సమాజంతోపాటు దేశాన్ని నడిపించగా, జాతిని జాగృతం చేయగల సాహిత్యమూ మారాలి. ప్రజలలో చైతన్యాన్ని విద్యుత్తులా నింపగల రచనలు రావాలి. ప్రభావమూ, మూడనమ్మకాలు, అజ్ఞానం బానిస మనస్తత్వం ప్రజల్ని అదుపాతాళానికి త్రొక్కేస్తుంటే, మరొక ప్రక్క డబ్బు, అధికారం దౌర్జన్యం దేశాన్ని పాలిస్తూ దోపిడీ వర్గాలకు నీరాజనాలు పడుతున్నాయి. తన చుట్టూ గిరిగీయబడ్డ పరిధినుండి ప్రతి వ్యక్తీ బయటపడి ఆలోచించగలగాలి. విద్య, అభ్యుదయ దృక్పదం, వాస్తవికాలోచన మాత్రమే దేశాన్ని ముందుకు నడిపించగలవు. వ్యక్తి ఆరాధనకు, బూర్జువాల సేవలకు అంకితమవుతున్న రచయితలు జాతికి పీడ పురుగులు.

చీకటి నుంచి ప్రజలను వెలుగులోనికి నడిపించగల చేవను చావు లేని సాహిత్యం మాత్రమే కలిగించగలదు అంటారు మరో అభ్యుదయ రచయిత.

కవిత్వం ప్రజలకు చేరువ కావాలని ఇంతకు ముందు రాసాను. దురదృష్టవశాత్తూ ఇటీవల చాలా మందికవులు ఏం రాస్తున్నారో వారికే అర్థం కాని రీతిలో కవిత్వం రాస్తున్నారనిపిస్తోంది.

కవిత్వంలో ఏయిజం చొప్పించినప్పటికీ అది ప్రజల భాషలో, ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఉండాలి. పదాడంబరాల్ని, వర్ణనల్ని నేను రాయవద్దనడంలేదు. అస్పష్టతను మాత్రమే నేను త్రోసిపుచ్చుతున్నాను.

ప్రతీకవాదమనే 'సింబాలిజం' కవిత్వంలో ప్రవేశించాక, కవిత్వం సామాన్యుడికి అందుబాటును దాటి మేధావి వర్గాల వంచను చేరిందని నేను భావిస్తున్నాను.

సంతోషంలోనూ బాధాకరమైన విషయం ఏమిటంటే-

ఇటీవల క్రొత్తగా చాలా మంది కవయిత్రులు తయారయి కవితారంగాన్ని కొత్త పుంతలు త్రొక్కిస్తున్న పరిణామం సంతోషమైనదే అయినా సుప్రసిద్ధుల్ని అనుకరిస్తూ తామూ 'సింబాలిజం' మత్తులోపడి కవిత్వాన్ని 'అస్పష్టంగా' తయారు చేయడం బాధాకరం.

'కొబ్బరాకుల నిచ్చెనలపై నిలవలేక
చూపులుజారిపోతుంటాయి'

లాంటి ప్రయోగాలు అర్థంగాక మేధావులే తలలు బద్దలు కొట్టుకుంటుంటే, ఇక సామాన్య జనం సంగతి వేరే చెప్పాలా?

ఇలారాస్తే—ఈ కవిత్వంలో అర్థం లేదని కాదు. ఆ భావం అసంఖ్యాక ప్రజానీకానికి అందటం లేదనే నా బాధ.

తిలక్ కవిత్వం ప్రజలకు దగ్గర యిందంటే కవిత్వంలో స్పష్టత-సూటిదనమే అందుకు కారణం. తిలక్ కవిత్వంలో కాని, శ్రీశ్రీ కవిత్వంలోకానీ, మల్లా రెడ్డి కవిత్వంలోకాని బుర్ర బద్దలు కొట్టుకోవాల్సిన అసంబద్ధత, అస్పష్టతలు కనిపించవు.

తిలక్ అమృతంకురిసి రాతిలో—
నా అక్షరాలు—
కన్నీటి జడులలో తడిసే దయాపారావతాలు
ప్రజా శక్తులా వహించేవిజయం ఐరావతాలు
వెన్నెలలో అడుకునేఅందమైన ఆడపిల్లలు
ఇందులో అర్థంకానిదేముంది?

ఇక శ్రీశ్రీ కవిత్వం చూడండి

'కూటి కోసం కూలికోసం
నటనంలో బ్రతుకుదామని
తల్లి మాటలు చెవిని పెట్టక
బయలు దేరిన బాట సారికి'

ఎంతో స్పష్టంగా, నియమబద్ధంగా సాగి పోతుంది కవిత.

మరొక కవితచూడండి—

'పతితులారా! భ్రష్టులార!
బాధాసర్పదష్టులార
బ్రతుకుమాలి, పనికి మాలి
శనిదేవత రథ చక్రపు టిరుసులలో
పడి నలిగిన దీనులారా!హీనులారా'

ఎంతో సూటిగా వుంది కవిత. అంటే వాళ్ళు ప్రజా కవులయ్యారు. అంటే కవిత్వం పరమావధి వర్గ చైతన్య, ప్రజా చైతన్యం. కవిత్వం ద్వారా సామాజిక విప్లవం రావాలి.

ఈ చైతన్య, విప్లవం రావాలంటే అసలు మనం చెప్పేదేమిటో ప్రజలకు అర్థం కావాలి. అంటే కవిత్వానికి ఏ తొడుగులూ, మునుగులూ లేకుండా ఏ అస్పష్టతలూ, అసంబద్ధతలూ పూయకుండా ప్రజల దగ్గరికి తీసుకువెళదాం.

అర్థం చేసుకోగలిగిన కవిత్వ పరమావధి సార్థకమవుతుంది.విదేశీ కవితా వాసనల్ని వదలి ప్రజలకు సూటిగా కవిత్వం చెప్పండని కవులందర్ని సవినయంగా ప్రార్థిస్తున్నాను.

- పాయసం సుబ్రహ్మణ్యం

సాహితి

అవకాశవాద స్నేహం

ఆఖర్న అందర్నీ ఒక్కొక్కళ్ళుగా మిగులుస్తుంది
ఒద్దుదాటగానే తెరచావ చింపి తెద్దుతగలేస్తుంది
నేను యీ కాలపు స్నేహం గురించి చెప్తున్నా
ఎద్దును దున్నుకున్నట్టు దున్నుకొని కసాయివాడి కమ్ముకుంటుంది
స్నేహం బహుపాత్రాభినేత్రి
స్నేహం రంగులు మార్చే ఊసరవెల్లి
స్నేహం మోసం చేసే గారడీ కత్తి
విత్తుకోసమే కద! విదేశీ స్నేహాలన్నీ
సిగ్గునిప్పేసి సీసాల దుప్పట్లు కప్పమనడం స్నేహం
చదువనేర్చినంక గురువును మర్చిపోవడం స్నేహం
చూపుతో మొదలయిన స్నేహం కట్నమై ఉరితీస్తుంది
మాటతో మొదలయిన స్నేహం కిరోసిన్‌మంటై మాడ్చుతుంది
చిల్లరచేతిలో పడ్డనే చిన్నకొడుకు చేయి కలుపుతాడు
చీరలు చేతపడ్డనే భార్య చేయినందిస్తుంది
నిజమైన స్నేహం స్వార్థంకోరదు
స్వచ్ఛమైన స్నేహం మోసం చేయదు
ఎండిన నారుమడికి మోటనీళ్లు పెట్టడం నిజం స్నేహమంటే
కడుపులో కనలినప్పుడు కంకులొలిసివ్వడం స్వచ్ఛమైన స్నేహమంటే
ఒంటరితనంలో గొంతువరకు నేను మునిగినప్పుడు
ఓ అక్షరంగాలి స్నేహంగా నన్నుతాకుతుంది
నేను కవితమ్మ ఒడిలో నిద్రపోతాను.

- దెంచనాల శ్రీనివాస్

గోర్బచేవ్ సంస్కర్త కాదు- సైంధవుడు

ప్రపంచమంతా ప్రశంసిస్తున్న నాయకుడిపై కలం దూయడం సాహసమైన పనే. మిఖాయిల్ గోర్బచేవ్ సంస్కర్త కాదు- సైంధవుడు అన్న చిరు పుస్తకం జర్నలిస్టు- రచయిత యలమంచి శేఖర్ ఈ సాహసానికి పూనుకున్నారు. 1/4 డెమ్మీలో పన్నెండు కార్టూనులు, ఐదు సేజీల వివరణ ఉన్న ౪ పుస్తకంలో గోర్బచేవ్‌ను శేఖర్ నిశితంగా విమర్శించారు. రష్యన్ ఫెడరేషన్ అధ్యక్షుడు బోరిస్ ఎల్సిన్‌ను, అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని, బూర్జువా ప్రచార సాధనాలను చిందరవందరగా ఏకేశారు.

ఏ దేశమైనా, ఏ సమాజమైనా పౌరుడికి పని హక్కు- స్త్రీకి అత్యాచారాల నుంచి పూర్తి రక్షణ, అల్పాదాయ వర్గాలకు ఉచిత విద్య, వైద్య సౌకర్యం కలించినన్నాడే మానవ హక్కుల మహోన్నయుడు అమెరికీయ అబ్రహాం లింకన్ ప్రవచించిన డెమోక్రసీ ఫర్ ది పీపుల్ అఫ్ ది పీపుల్ అండ్ బైది పీపుల్ నినాదానికి సార్థకత అని, అలాంటి హక్కులు లేకుండా ఏ దేశమైనా, ఏ సమాజమైనా తనది ప్రజాస్వామ్య వ్యవస్థగా చెప్పుకుంటే అదో దారుణ అసత్యం, భయానక బూటకం. ఘోరమైన నయవంచన అని ఈ పుస్తకంలో పేర్కొన్నారు.

ఈ ఆధునిక యుగంలో కూడా మనిషి ఉపాధి లేక ఆకలితో అలమటించితేనూ, ఆకలి బాధతో మృత్యు కోరల్లో చిక్కుకుంటేనూ అది మానవ జాతికి మాయని మచ్చ కదా! ఈ నాగరిక యుగంలో కూడా మనిషి దుర్గంధ భూయిష్టమైన మురికివాడల్లో మగ్గిపోతూ వైద్య సదుపాయం లేక మట్టిలో కలిసిపోతే అది మానవ మనుగడకే తీరని కళంకం కాదా? అప్పుడు మనం న్యాయ దేవత దృష్టిలో మానవులుగా కాక మానవ మృగాలుగా మిగిలిపోమా అని శేఖర్ ప్రశ్నించారు. ఈ అభిశాపం నుంచి మార్గం సోషలిజం ఒక్కటే అని చెప్పడం ఇందులో సారాంశం.

మహాత్ములైన గౌతమ బుద్ధుడు, ఏసుక్రీస్తు ఆధ్యాత్మిక వాదంతోపాటు ఆర్థిక న్యాయాన్ని కూడా ప్రబోధించారని చెబుతూ "మనిషికి కావలసింది ప్రేమైక హృదయం. దొంగతనం చెయ్యకు, దోపిడీలు చెయ్యకు, ప్రతి వ్యక్తి తన శ్రమ ఫలాన్ని పూర్తిగా అనుభవించేందుకు సాయం చెయ్యి" అన్న గౌతమ బుద్ధుడి ప్రబోధాల్ని, "నీ పొరుగు వారినికూడా నీలాగ ప్రేమించు, అవసరానికి మించి మూటలు కట్టకు" అన్న ఏసుక్రీస్తు ప్రబోధాన్ని కూడా ఇందులో ఉటంకించారు.

తూర్పు యూరపులోనూ తప్పులు జరిగాయని అంగీకరిస్తూ వాటికి కారణం సైద్ధాంతిక లోపాలే కారణమని, నాయకత్వ భ్రష్టత్వమే కారణమని శేఖర్ అన్నారు. శ్రామిక రాజ్యానికి చమురు పెట్టి సర్వనాశనం చేయడానికి ఈ శతాబ్ది అరవై దశకంలో నికృష్ట తిరోగమనానికి క్రుశ్చెవ్ ఆరంభించిన అంతరత విధ్వంసం దీనంతటికి కారణం అని, పెట్టుబడిదారీ వర్గాలు బూర్జువా ప్రచార సాధనాలు ఇచ్చిన ప్రోత్సాహంతో బూటకం ప్రజాస్వామ్యం మాయలో గోర్బచేవ్ సోషలిస్టు వంధా నుంచి దారితప్పి ప్రపంచ శ్రామిక శక్తికి తుతీయ



ప్రపంచ దేశాలకు తీవ్ర అన్యాయం చేస్తూ పెట్టుబడిదారుల అమెరికన్ సామ్రాజ్యవాదుల గుప్పిట్లోకి నెడుతున్నారని శేఖర్ పేర్కొన్నారు.

స్టాలిన్‌ని నర హంతకుడని నిందించేవాళ్ళను జాన్సన్, నిక్సన్ వంటి మానవ మృగాల మాటేమిటని ప్రశ్నిస్తూ రష్యాలో ఆనాటి పాత్రికేయులకు బద్రాష్ 'బెరియాజే'కారుడని ఇందులో అన్నారు. భారతదేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించిన రీగన్‌ను నీచాతి నీచ నయవంచకుడిగాను, దక్షిణాఫ్రికా శ్వేతజాతి నరహంతకులను సిగ్గులేకుండా సమర్థిస్తున్న మార్గరెట్ థాచర్‌ను స్త్రీగా పుట్టినా స్త్రీ హృదయం లేని ఆడదానిగా శేఖర్ దుయ్యబట్టారు.

అమరజీవి సాల్వడార్ అలెంటాకు, క్యూబా నాయకుడు ఫిడెల్ కాస్ట్రోకు శేఖర్ ఘనంగా నివాళులర్పించారు. శేఖర్ ఉత్తమ చిత్రాలకు ప్రముఖ కార్టూనిస్టు వర్సెస్ రేఖాచిత్రాలు కూర్చడం ఈ పుస్తకంలో ప్రత్యేకత. ఈ పుస్తకం ఖరీదు నాలుగు రూపాయలు. సోషలిజాన్ని గట్టిగా నమ్మేవారు, వ్యతిరేకించేవారు తప్పనిసరిగా చదవవలసిన పుస్తకం.

(సమరణ-యలమంచి శేఖర్, 309 సమరాల్, ఆమృతా హిల్స్, బంజారాహిల్స్, హైదరాబాద్-500 482)

అర్థ తాత్పర్యాలుకూడా చెప్పాలా?

The "critic who uses such a melthod to settle his personal accounts or deliberately slander some one is villian" అన్నాడు సోవియట్ విమర్శక పితామహుడు బానాషార్కీ. సరిగ్గా శ్రీ త్రిపురనేని వారు యిదే పని చేశారు. వారు కుక్కుట మిశ్రప్రాదుడిని ఆవాహన చేయడం, "ఆచారి పురోహితుడో, పంతులో తెలియదు కానీ" అనడం, 'సన్నాసి' ఆశ్రమాన్ని స్వీకరించినట్లుందనడం, "లాల్ సలామ్ కొట్టాలా శుద్ధి చెయ్యాలా" అనడం యివన్నీ బానాషార్కీ చెప్పినట్లు 'Slander some one'లోకి వస్తాయి కానీ సాగుతున్న చర్చతో యీ అవాచ్యాల అవసరంలేదు. కనుక బానాషార్కీ లెక్కప్రకారం శ్రీ త్రిపురనేని 'విలన్' అనుమాట!

వాదంలో "వక్రీకరించడం కానీ, ఉన్నదాన్ని లేనట్టు, లేనిదాన్ని ఉన్నట్టు, చెప్పడం కానీ, దాట వెయ్యడం కానీ చెయ్యకూడదు"అని వాద విద్యా "సంప్రదాయా"న్ని శ్రీ త్రిపురనేని బోధించారు. కానీ ఆయన యివన్నీ చేశారని నా వ్యాసాల్లో వివరించాను. "చర్చల్లో అనుసరించ వలసిన వాదానాన్ని గురించి మన పూర్వులు ఎన్నో సూక్ష్మ విషయాలు వివరించారు" అన్నారు శ్రీ త్రిపురనేని. వారికి "పూర్వులు" జ్ఞాపకం వుండడం ముదావహం. కానీ ఆ పూర్వులకు మర్యాదోల్లంఘనం తెలియదు. ప్రతివాది వాదాన్ని ఖండించాలన్నారే కానీ అవహేళనలకు దిగాలని బోధించలేదు వారు. మరి శ్రీ త్రిపురనేని వాద పద్ధతి అంతా అమర్యాదకూ, అవహేళనకూ రంగభూమిగా వుందాయె! పోనీండి- శ్రీ త్రిపురనేని సంస్కార విశేషమే అంత అనుకుందాం.

ఇక అసలు విషయానికొద్దాం- "రాతి ముక్కలూ, గులకరాళ్ళూ, ఇనుప గుగ్గిళ్ళ వంటి పద్యాలే విశ్వనాథ రాస్తాడని నేను అంటే ఆచారి గంతులేస్తున్నాడు. అక్కడక్కడ సరళంగా వున్న పద్యాలు ఉల్లేఖించి ఇవి కూడా అర్థం కావా? అంటున్నాడు. ఆచారి పురోహితుడో, పంతులో నాకు తెలియదు కానీ నేను మూడు దశాబ్దాల నుంచీ కాలేజీలో తెలుగు మాష్టరుగా వున్నాను. నాకు పద్యం గురించి అణుమాత్రం తెలియకుండా ఉండటం సాధ్యమా ఆచారీ?" అని శ్రీ త్రిపురనేని వారు ఆక్రోశిస్తున్నారు. ఈ వాదంలో ఆచారి పురోహితుడో, పంతులో పూర్తిగా అనవసరం.

మూడు దశాబ్దాలుగా తెలుగు మాష్టరుగా పనిచేసినంత మాత్రాన పద్యం గురించి తనకు తెలుసునని శ్రీ త్రిపురనేని భావించడం ఆయన భ్రమ. దీనికి ఉదాహరణ డిసెంబర్ 17న ప్రచురితమైన ఆయనే వ్యాసంలో ఉదహరించిన పద్యమే. "తనదైన అనుభూతి తనదిగాన తలచిన రామునే తలచెద నేనును నా భక్తి రచనలు నావి గాన" అంటూ విశ్వనాథ పద్యభాగాన్ని యన ఉదహరించారు. దీనిలో "తనదైన అనుభూతి తనదిగాన" అనే భాగం దాని పైపాద భాగం "చేసిన సంసారమే సేయుచున్నది"తో అన్వయించాలి కానీ "తలచన రామునే...." అనే పాదంతో కాదు. పద్యంలో ఏ భాగం దేనితో అన్వయిస్తుందో తెలియని శ్రీ త్రిపురనేని కేవలం మూడు దశాబ్దాలు తెలుగు 'మాష్టరీ' చేసినంత మాత్రాన పద్యం గురించి తెలిసిపోతుందనుకోవడం అజ్ఞానం.

శ్రీ త్రిపురనేనికి అన్వయమే కాదు పద్యాల అర్థ తాత్పర్యాలు కూడా తెలియవనడానికి మరో ఉదాహరణ ఆయనే అందించారు అదే వ్యాసంలో! చూడండి- "తమ కులాచార రీతులు తప్పినట్టి వారలెవ్వరో వారినిబట్టి తీసుకురమ్మని దశరథుడు గూఢచారులను ప్రయోగించాడు" అన్నారాయన. అది బాలకాండ ఇష్టి ఖండంలోని 76వ పద్యం. ఇంతకీ యీ గూఢచారులను ప్రయోగించినది దశరథుడు కాదు- "సుమంత్రుడు"!! అమోఘ్యా సందర్శన తరువాత దశరథుడు సుమంత్రునితో "ఊళియవు నాకు లైవయిన యొప్పులు చూపి నమస్త ధాత్రియం, దొలులుట లేమి చెప్పదవో! జనులెంతగ నున్న నంతలో, నొలువులు చేసికొందు రన నున్నదొ లేదొ మఱుప్పు సప్పలో, కలువులో కష్టమో తెలియగావలె నీ పయి చూపులేటికిన్" అన్నాడు. అంటే "పైకి అంతా బాగానే ఉంటారయ్యా! వారి అసలు కష్టాలేమిటో తెలియాలి" అన్నాడు. శ్రీ త్రిపురనేని వంటివారికి పద్యాలకు అర్థాలు కూడా చెప్పవలసిన "దుస్థితి" నాకు సంప్రాప్తించింది మరి ఏం చేయను అప్పుడు "అని నంత నవ్వెసగనా, ననమున మఱుకుండి మఱుదినంబున జేసిం, గనుగొని బాములు లేమలు, వినిపింపగ జనుల భేరి వేయించె నొగిన్"అంటే యీ భేరి వేయించినవాడు దశరథుడు కాదు- సుమంత్రుడు! అతడే గూఢచారులను కూడా ప్రయోగించాడు. ఇదీ అసలు కథ- దశరథుడు గూఢచారులను ప్రయోగించాడని శ్రీ త్రిపురనేని వక్రీకరించారు. ఇంతకీ శ్రీ త్రిపురనేని యీ పద్యాన్ని ఎందుకు ఉదహరించారు? విశ్వనాథ సాహిత్యం కుల విషంతో నిండిందని, బ్రాహ్మణాభిమానంతో నిండిందని చెప్పడానికి మాత్రమే. కానీ యిదే పద్యంలో "బ్రాహ్మణులను చేరపాలి కాడెవ్వడో" వాడినికూడా పట్టి తెమ్మని సుమంత్రుడు ఆదేశించాడు. అంటే దశరథుడు రాజ్యంలో వేదపాఠికాకుండా కేవలం జన్మమాత్ర బ్రాహ్మణత్వంతో చెలాయించేవాడు శిక్షార్హుడు! ఈ విషయాన్ని శ్రీ త్రిపురనేని దాటవేశారు. ఇదేనా వాద నీతి?

అలాగే మరో పద్యం ఉదాహరించారు వారు "ఇదిగో బ్రాహ్మణ రక్షణ కోసమయి" అని రాముడు తాటక వధ చేశాడన్నారు. చందస్సు కూడా శ్రీ త్రిపురనేనికి తెలియదనడానికి ఇది ఉదాహరణ. "రక్ష కోసమయి" అని వుంటేనే గణం సరిపోతుంది- కానీ శ్రీ త్రిపురనేని మూడు దశాబ్దాల తెలుగు 'మాష్టరీ'లో ఒక 'అణా' సంపాదించి యిక్కడ అతికించారు. సరే పోనీండి అచ్చు తప్పనుకుందాం కానేవు. ఆ పద్యం యిది- "ఇదిగో బ్రాహ్మణ రక్ష కోసమయి యీ యీ దేశ సౌభాగ్య సంపదకై మద్దురు దక్షిణార్థమయి యీ పాపాత్మయో తాటకన్, జదియింతున్----"

అంటూ తాటక వధ చేశాడు రాముడు. "దాట వెయ్యడం" చెయ్యకూడదని వాదనీతి సూత్రాలు వల్లించిన శ్రీ త్రిపురనేని "ఆ యీ దేశ సౌభాగ్య సంపదకై" అనే దాన్ని ఎందుకు దాటవేశారు? అది వారి వాదానికి పనికిరాదు కనుక! ఏమి త్రిపురనేనివారి వాద వైభవం? ఇక్కడ శ్రీ త్రిపురనేని మాటలే ఉదహరణీయాలు- "నిరంతర ఆలోచన లేకుండా మనకు అవసరం వచ్చినప్పుడు ఏ కొటేషన్లకోసమో వాటిని సమీపిస్తే తల పగిలిపోతుంది. దుర్భరమైన తప్పుతోవలో పడిపోయి పరవంచనకు పాల్పడతాం. పరవంచన ఆత్మవంచనకు దారితీస్తుంది." (డిసెంబరు 17 సాహితీలో త్రిపురనేని). సరిగ్గా అదే జరిగింది శ్రీ త్రిపురనేనికి. కానీ కొద్ది తేడా లేకపోలేదు. మూడు దశాబ్దాల తెలుగు 'మాష్టరీ'లో పద్యం గురించి తనకు తెలిసిపోయిందనే "ఆత్మవంచన"తో మొదలై తానొక సాహిత్య విమర్శకుడినే "పరవంచన"కు పాల్పడుతున్నారాయన!

(ఇంకా వుంది)

-వల్లభాచార్య

సమాధానం

విశ్వనాథ సాహిత్యం

[14 సంచిక సాహితీ తరువాయి]

"చెలియలికట్టలో ఏం చెప్పాడు? స్త్రీ విద్యను గురించి చెప్పాడు." అంటారు వల్లభాచార్య. విశ్వనాథ చెలియలికట్ట నవల చదివిన ఎవరికీ అందులో స్త్రీ విద్యను గురించిన చర్చకూడా కనపడదు. చెలియలికట్ట అంటే సముద్రపు గట్టు. సముద్రం సాధారణంగా రం గట్టు దాటదు. దాటితే వరద భీభత్సంతో గ్రామాలకి గ్రామాలే మునిగిపోవచ్చు. ఎంతటి జననష్టమైనా జరగవచ్చు.

అలాగే హిందూ సంప్రదాయం జీవితానికి హద్దు. ఆ సంప్రదాయిక ధర్మాన్ని ఉల్లంఘిస్తే జీవితం నాశనం అయిపోతుంది. సముద్రుడు ధర్మబద్ధుడు కనుక చెలియలికట్ట దాటాడు: కానీ పాతాళం నుంచీ భయంకర విషాగ్ని జ్వాలలు తాటిచెట్టంత తరంగరూపాలతో విజృంభిస్తున్నవి. వాటితో సముద్ర ధర్మానికి గ్లాని ఏర్పడి చెలియలికట్ట దాటి జలప్రళయం వస్తుంది. లోకం నాశనమైపోతుంది. అలాగే హిందూ వర్ణాశ్రమ ధర్మాలనే ప్రశాంత సాగరంలోకి సంఘ సంస్కర్త విషభావాలు అనే విషజ్వాలలు ప్రవేశించాయి. ధర్మాన్ని అతిక్రమించటంతో హిందూ సమాజం నాశనమైపోతుంది. కాబట్టి హిందూధర్మాన్ని కాపాడుకోవటంకోసం సంస్కర్తల భావాలకు అడ్డుకట్టవేయాలి. ఈ విధంగా ఈ నవల సంఘ సంస్కరణోద్యమ ఆశయాలన్నిటినీ ఖండించటానికి విశ్వనాథ రాసారు. కొంతమంది ఆధునిక విమర్శకులు చెలియలికట్ట నవల చలం ప్రబోధించిన స్వేచ్ఛాప్రణయ సిద్ధాంతాన్ని ఖండించటానికి విశ్వనాథ రాసారని అభిప్రాయపడ్డారు. ఇది కొంతవరకు నిజమే కానీ, విశ్వనాథ ఖండన సంఘసంస్కర్తలు హిందూ ముస్లిం భూస్వామ్య వ్యవస్థల కర్కశ బంధనాల నుంచీ స్త్రీని విముక్తి చెయ్యాడానికి చేసిన సర్వకృషిని ఖండించటం వరకూ విస్తరించింది.

రాజా రాంమోహనారాయ్ నుంచీ 1930 దాకా భారతదేశంలో సంఘసంస్కర్తల సంస్కరణలు అనేక రంగాలకి వ్యాపించినా స్త్రీ జన సంక్షేమం కోసం చేసిన సంస్కరణలు ప్రధానమైనవి. అంతర్జాతీయంగా ప్యూరిటనిజానికి వ్యతిరేకంగా దేశదేశాల్లో జరిగిన పోరాటాలనుంచీ స్త్రీ విముక్తి ఉద్యం ప్రారంభమైంది. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ స్త్రీని ప్యూడల్ బానిసత్వం నుంచీ విముక్తి చేసింది. పరిశ్రమల్లోనూ, ఇతర బూర్జువా సామాజిక సంస్థల్లోనూ పని చేయటానికి స్త్రీలు గృహబంధనం నుంచీ సాంఘిక జీవితంలోకి ప్రవేశించారు. ఓటుహక్కు ఉద్యం చాలా ముఖ్యమైనది. దీన్తోబాటు వివాహవ్యవస్థనీ, సంప్రదాయిక నీతినీ, పురుష అణచివేతనీ ప్రశ్నించారు. ఈ ఉద్యమంలో కొందరు" ఫ్రీలవ్' 'సిద్ధాంతాన్ని కూడా ప్రచారంచేశారు. పెళ్ళి అనే పేరుతో ఏర్పడిన బలవంతపు సెక్స్ సంబంధాన్ని ఎదిరించటం, భార్య ఇష్టపడకపోతే భర్త బలవంతం చేసినా ఒప్పుకోవలసిన అవసరం లేదనటం 'ఫ్రీలవ్' సిద్ధాంతానికి అర్థం. పెళ్ళి పేరుతో నిర్బంధ సెక్స్‌సంబంధ వ్యభిచారం కంటే హీనం అని వాళ్ళ అభిప్రాయం. ఫ్యాక్టరీల్లో పని చేసే స్త్రీ కార్మికులు సంఘటితంగా తమ హక్కుల కోసం పోరాటం చేసారు. సమిష్టి కుటుంబస్థానంలో పరిమిత కుటుంబం వచ్చింది. ఈ బూర్జువాస్త్రీ విముక్తి ఉద్యమాల వల్ల మానసికంగా, నైతికంగా స్త్రీ మీద బరువు బాధ్యతలు ఎక్కువయ్యాయి.

కానీ ప్యూడల్ చీకటి గదుల్లో బానిస సంకెళ్ళలో, ఒక పీడలాగ బతికిన స్త్రీ కంటే బూర్జువా వ్యవస్థలోని స్త్రీ నిస్సందేహంగా స్వేచ్ఛనీ, వ్యక్తిత్వాన్నీ, సాంఘిక జీవితాన్నీ, విజ్ఞానాన్నీ, ప్రశ్నించటాన్ని నేర్చుకొన్నది. సోషలిస్టు ఉద్యమాల్లో స్త్రీ ఇంకా పురోగమించింది. ఫ్రెంచి విప్లవంలోనే స్త్రీలు వేలాది మంది వీధుల్లోకి వచ్చి అద్భుతమైన పోరాటాలు చేశారు.రష్యన్ విప్లవం స్త్రీ విముక్తి పోరాట చరిత్రలో కీలకమైంది. మౌలికమైంది. చైనా విప్లవంలో మావో స్త్రీ అణచివేత రూపాలను విశ్లేషించి పరిష్కారం కోసం స్త్రీలను సంఘటితం చేశాడు. ఇంత జరిగినా స్త్రీ విముక్తి ఇప్పటికీ జరగలేదు. ఈ అంతర్జాతీయ ఉద్యమాల ప్రభావంలోనే సంఘ సంస్కర్తలు కానీ, చలం కానీ స్త్రీ విముక్తి కోసం పోరాటాలుచేశారు. సంఘసంస్కరణోద్యమకంటే ముందే భారత దేశంలో స్త్రీలు గిరిజన, ఆదివాసీ, రైతాంగ పోరాటాల్లో పాల్గొన్నారు. 1930 వచ్చేటప్పటికీ అనేక మంది స్త్రీలు విద్యా విజ్ఞానాలు సంపాదించి వివిధ రంగాల్లో ప్రముఖ పాత్రవహించారు. జాతీయోద్యమపోరాటంలోకి విజృంభించారు. స్త్రీ పురుష సంబంధాల విషయంలో సంస్కర్తల కంటే చలం చాలా మౌలిక సమస్యల్ని లేవనెత్తాడు. లైంగిక దోపిడీనిరసించాడు. సంస్కర్తల్లో ఒకరిద్దరు తప్ప మిగిలిన వాళ్ళు వివాహ వ్యవస్థని ప్రశ్నించలేదు. చలం వివాహ వ్యవస్థ పునాదిమీదే బలమైన విమర్శ వెట్టాడు. లక్షలోపాలున్నా చలం తెలుగు సాహిత్యంలో స్త్రీ విముక్తి ఉద్యమవైతాలికుడు. ఒక వ్యవస్థ మారినప్పుడు లేదా మారుతున్నప్పుడు ఆ వ్యవస్థలోని స్త్రీ పురుష సంబంధాలూ, వాళ్ళ సామాజికపాత్రా కూడా మారితీరుతుంది. ఈ మార్పునే ఒక స్థాయిలో సంస్కర్తలు, మరొక స్థాయిలో చలం ప్రచారం చేశారు.

విశ్వనాథ చెలియలికట్టలో ఈ మార్పులన్నిటినీ ఖండించి బ్రాహ్మవివాహ వ్యవస్థనీ, గృహ్యసూత్రాల, ధర్మశాస్త్రాల స్త్రీ పురుషసంబంధాల్ని సమర్థించారు. ఈ సమర్థనకి అనేక కుతర్కాలకీ, అబద్ధాలకీ అసంగతాలకీ పాల్పడ్డాడు. ఆధునిక స్త్రీ పురుష సంబంధ సిద్ధాంతాన్ని వక్రీకరించి ఎవరూ చెప్పని విషయాల్ని కల్పించి అవహేళన చేసి తిరోగామి దృక్పథాన్ని పునరుద్ధరణవాదాన్ని ప్రతిపాదించాడు. సంసారం సాగరం అనే భావానికి ప్రతికగా సముద్రాన్ని తీసుకొని, పాతాళలోకంనుంచీ మహా భయంకర విషాగ్ని జ్వాలలు తరంగరూపంలో ఉవ్వెత్తుగా వస్తున్నాయని చెప్పిన విషభావాలు విశ్వనాథభావాలే కానీ, ఆధునికుల భావాలు కావు. విశ్వనాథతనవి విషభావాలూనీ, ఆధునిక సమాజ వినాశనకర భావాల

డైలీ సీరియల్ (28)

చెదపట్టిన చరిత్రపుటల నుండి జారిపడిన అరుణ సిందూరం....

నవలానయాగరా

చల్లాసుబ్రహ్మణ్యం

ఇదే అరుణారుణ అక్షరరూపం

(గత సంచిక తరువాయి)

వరుణ్ ఆమెను చూస్తున్నాడు.

ఆమె తండ్రి చెప్పింది అక్షరాల నిజం-కానీ-ఓ న్యాయవాదిగా-న్యాయం చట్టం కూలంకషంగా తెలిసిన తాను కూడా ఆ విధంగా ఆలోచించినప్పుడు- తులసి చెప్పినట్టు- ఇక ఈ కోర్టులూ, లాయర్లు అనవసరం-మొదటి రోజు తులసి తరపున తాను వాదించటానికి లేచినప్పుడు-ఎదురుగా కూర్చున్న చక్రపాణి ముఖంలో తన మీద కనిపించిన అవహేళనను తను గ్రహించాడు.

తులసిచేత సాక్ష్యం ఇప్పించి-సుమతి రాసిన ఉత్తరం కోర్టులో సమర్పిస్తే

నిస్సందేహంగా నేరస్తులకు శిక్షపడుతుంది.

సుమతి ఆత్మ శాంతిస్తుంది.

బరువుగా నిట్టూర్చి తులసిని చూస్తూ-

"అలాగే నమ్మా- కోర్టు రేపటికి వాయిదా పడింది. రేపు రెండు గంటలకు నువ్వు కోర్టులో హాజరై సాక్ష్యం చెప్పాలి" అన్నాడు.

"తప్పకుండా-రేపు ఉదయం పది గంటలకు నాకు ఎగ్జామ్ ఉంది. అంచేత కాలేజ్‌కెళ్లి లంచ్ నుండి తిన్నగా కోర్టు కొస్తాను" అంది ఉత్సాహంగా తులసి.

"నువ్వొక్కదానివే రావటం క్షేమం కాదు-నేనొచ్చి నిన్ను పికప్ చేసుకుంటాను. కాలేజ్ దగ్గరే వెయిట్ చేస్తుంటాను" అన్నాడు వరుణ్.

"అలాగే" అంది తులసి.

"సుమతి రాసిన ఉత్తరం ఎక్కడుంది?" అడిగాడు వరుణ్.

ఆమె లేచి బీరువా తెరిచి అందులోంచి కవర్ తీసిచ్చింది.

వరుణ్ చదివాడు.

గోపాల్‌వర్మ గుట్టంతా అందులో వివరంగా రాసింది సుమతి-తన భర్త టోనీకి గోల్డ్ బిస్కట్స్ స్మగ్లింగ్ వ్యవహారాలన్నీ అప్పగించినట్టు- పోలీసులు ఎటాక్-పై అధికారుల జోక్యంతో టోనీని విడిచిపెట్టటం-టోనీ ఆ రాత్రి ఇంటికొచ్చి రెస్టులెస్‌గా ఉండటం చూసి ఆమె విషయం అడిగితే అప్పుడు టోనీ-గోపాల్‌వర్మకు తనమీద అనుమానమొచ్చిందనీ తామిద్దరి ప్రాణాలకు ప్రమాదం ఏర్పడిందనీ చెప్పటం-అన్నీ వివరంగా ఆధారాల్తో సహా రాసింది.

ఖచ్చితంగా ఈ ఉత్తరాన్ని కోర్టులో సబ్‌మిట్ చేస్తే-గోపాల్‌వర్మను చక్రపాణీ కాదు. చివరకా భగవంతుడు కూడా రక్షించలేడు.

ఆ పైన తులసి సాక్ష్యంతో-

గోపాల్‌వర్మ మట్టి కరుస్తాడు-

తృప్తిగా నిట్టూర్చి-తులసిని చూస్తూ అన్నాడు వరుణ్.

"రేపు కోర్టులో చక్రపాణి తన అనుభవమంతా రంగరించి నిన్ను క్రాస్ ఎగ్జామిన్ చేస్తాడు-అతను నిన్నెంత కంగారు పెట్టాలని ప్రయత్నించినా నువ్వు చూసింది-చూసినట్టు-అక్షరం కూడా పొల్లు పోకుండా వివరంగా చెప్పమ్మా. ఏమాత్రం తొట్రుపడినా-తడబడినా దాన్ని మహత్తరంగా ఉపయోగించుకుంటాడు చక్రపాణి."

చిన్నగా నవ్వింది తులసి.

"భయపడకు. ఎంత కంగారు పెట్టినా-నేను చూసింది చెప్పటానికి ఆలోచించుకోవల్సిన అవసరం లేదు. నీకెందుకు ధైర్యంగా ఉండన్నయ్యా" అంది.

అయినా

దాదాపు గంటసేపు చక్రపాణి ఏ ఏ ప్రశ్నలు వేస్తారో ఊహించి అవన్నీ ఆమెను అడిగి-

దేనికెలా జవాబు చెప్పాలో వివరంగా చెప్పాడు వరుణ్.

జాగ్రత్తగా విని ఆనందంగా అంది తులసి.

"ఇంక నీకేం దిగుల్లేదు. రేపు కోర్టులో గెలుపు మనదే. కంగారు పడకన్నయ్యా."

* * *

"యువరానర్."

మనిషికి ప్రాణం ఎంత ముఖ్యమో-న్యాయానికి సాక్ష్యం అంతే ముఖ్యం అని న్యా ఉద్దేశ్యం.

వేయి మంది దోషుల ప్రాణాలకన్నా- ఒక్క నిర్దోషి ప్రాణం విలువైందన్నది న్యాయశాస్త్రం ప్రథమ సూత్రమైతే- ఆ ప్రాణం నిలబెట్టటానికి సాక్ష్యం కూడా అంతే విలువైందని సవినయంగా మనవి చేసుకుంటున్నాను. కేవలం డబ్బు- అధికారంతో-ఓ వ్యక్తి కొన్ని ప్రాణాల్ని అతి సులువుగా తన స్వార్థం కోసం హరించటం-సభ్య సమాజంలో ఏ మనిషీ హర్షించడు. న్యాయమనేది డబ్బు, అధికారాలకు దాసోహమంటున్న అపోహ నేడు సామాన్యుడిలో బలంగా నాటుకుపోయినప్పుడు-

డబ్బు అధికారాలే న్యాయస్థానంలో అంతిమ విజయం ప్రతిసారీ సాధించడం అనవాయితీ అయినప్పుడు-మిలార్డ్- ఈ న్యాయవ్యవస్థమీద సామాన్యుడి నమ్మకంపోయి- క్రమంగా ఆటవిక న్యాయం ఈ సమాజాన్ని శాసించే ప్రమాదముంది- అందుకే మిలార్డ్-

డబ్బు అధికారం గల ఓ వ్యక్తి-తన స్వార్థం కోసం చేసిన ఓ నరమేధంలో సమిధలుగా మారిపోయిన-సుమతి-ఆమె భర్త టోనీ అనబడే మోహన్‌రావ్ హత్యల వెనకున్న హంతకుడిని ఇప్పుడు పవిత్రమైన న్యాయస్థానం ముందు వెలికితీయబోతున్నాను.!."

ఓ క్షణం ఆగాడు వరుణ్.

కిక్కిరిసిన కోర్టు హాలంతా ఉద్విగ్నతతో ఊపిరి బిగబట్టింది. చక్రపాణి కళ్లల్లో ఆశ్చర్యాన్ని గమనించిన వరుణ్ మనసులో నవ్వుకుని జడ్జిని చూస్తూ-

"శ్రీమతి సుమతి హత్య కేసులో-అతి ముఖ్యమైన సాక్ష్యం ఉందన్న విషయం ఎవరికీ తెలీదు-హంతకులు శ్రీమతి సుమతిని హత్య చేస్తుండగా-అదే ఇంట్లో- బెడ్‌రూంలో ఉండి తలుపుకున్న కీహోల్ నుండి ప్రత్యక్షంగా చూసిన ఒకే ఒక సాక్షి కుమారి తులసి."

కోర్టు హాలులో కలకలం బయల్దేరింది-

అందరి తులసికోసం ఆసక్తిగా చూస్తున్నాయి.

"మిలార్డ్-కుమారి తులసిని సాక్ష్యం చెప్పేందుకు అనుమతింపవలసిందిగా కోరుతున్నాను" అన్నాడు వరుణ్.

ఇదు క్షణాలనంతరం-

నెమ్మదిగా నడుచుకుంటూ లోనులో నిలబడింది తులసి.

బెంచి క్లర్క్ ఆమెచేత అంతా నిజమే చెబుతానని శపథమీద ప్రమాణం చేయించాడు.

అంతా ఆమెను ఉత్కంఠతతో చూస్తున్నారు.

(ఇంకా వుంది)

ఈ సీరియల్‌ను సమర్పిస్తున్నవారు అమృతాంజన్ లిమిటెడ్ Sponsered By AMRUTANJAN LTD

నిజం నిరూపిస్తే సమ్మె విరమిస్తాం

బందరు, జనవరి 19 (నవవార్త) : "స్థానిక ఎన్.వి.పి.హెచ్. యింజనీరింగ్ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది సమ్మె అసంబద్ధమని" కళాశాల. కార్యదర్శి శ్రీ దైలా మధుసూదనశాస్త్రి చేసిన ప్రకటనను బోధనా సిబ్బంది కార్యదర్శి శ్రీ జె. వి.ఎన్. రాజు, బోధనేతర ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. ఎన్. శాస్త్రి ఖండించారు.

"సిబ్బంది ఎందుకు సమ్మె చేస్తున్నారో తెలియదని 9న ప్రకటనలు చేసిన పాలక వర్గం కార్యదర్శి కనీసం 16 నైనా మేల్కొని సమస్యలు గురించి విలేఖర్లను పిలిపించి వారి అభిప్రాయాలు వివరించుకున్నారు. ఆ సమావేశానికి తమను కూడా ఆహ్వానించి వుంటే అందరి సమక్షంలోనే నిజం వెల్లడయ్యేదని" వారన్నారు.

"ప్రభుత్వ నిబంధనల మేరకు జీతభత్యాలిస్తున్నట్లు యాజమాన్యం సక్షాన కార్యదర్శి నిరూపిస్తే తాము సమ్మె విరమిస్తామని వీరు సవాల్ విసిరారు. వేతనాల విషయంలో కేవలం సిద్ధార్థ, కడవ సిబ్బంది విషయంలో కోర్టుకు వెళ్లటం 1987 అక్టోబరు 7న జరిగాయిలు చెల్లించాలని కడవనాన్ టీచింగ్ స్టాఫ్ విషయంలో కోర్టు ఆదేశించిందని దాని మీద సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు కూడా ఆదేశాలిచ్చారని, అయినా వానిని అమలు పర్చక పోవటం ప్రభుత్వాన్ని దిక్కరించటమేనని " వీరు ఆరోపించారు.

"ఈ బందరు యింజనీరింగ్ కళాశాల పైకారిని భరించలేక అనేక మంది అర్హతలు గలవారు కళాశాలను వదిలి పోయారనేది జగమెరిగిన సత్యం. యిందులో బోధనా సిబ్బంది రెండు రకాలుగా విశ్వవిద్యాలయం ఎంపిక చేసిన వారని, కాని వారిని రెండు రకాలు. అలాగే నాన్ టీచింగ్ వారిలో అర్హత, అనుభవం కల సిబ్బంది వున్నా యాజమాన్యం 6 సంవత్సరాలుగా ఇంటర్వ్యూలు నిర్వహించనందున అనేకులు అడ్‌హాక్‌లుగా వున్నారు. విద్యార్థులను తీసుకొనడంలో తప్ప అధ్యాపక నియామకాలలో కమ్యూనిటీ రోస్టరు తామను సరించ నక్కరలేదని శాసన సభా కమిటీకి యాజమాన్యం వ్రాతపూర్వకంగా ఇచ్చింది. అదలా వుండగా వున్న సిబ్బందిని రోస్టర్‌లో అమర్చి ఖాళీలను భవిష్యత్‌లో పూరించగలమని నాగార్జున యూనివర్శిటీకి దీని యాజమాన్యం చెప్పింది. విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆమోదం తెలపడానికి కావల్సిన సమాచారం పెంటనే పంపాలని యూనివర్శిటీ ఆశించినా, ఈ యాజమాన్యం సమాచారం అంద చేయకుండా, సిబ్బందిని రెగ్యులర్ చేయకుండా ఉద్యోగభద్రత లేకుండా చేసారు. యితర అన్ని యింజనీరింగ్ కళాశాలల్లో యాజమాన్యాలు సులభంగా రెగ్యులర్ చేస్తే యీ కాలేజీ యాజమాన్యం దశాబ్దంగా చేయలేకపోవటం అసమర్థతకు ప్రత్యక్ష నిదర్శనం అని ఈ నాయకులు వివరించారు.

"సిబ్బంది జీతభత్యాలలో, నియామకాలు వున్న అవకతవకలు సరిదిద్దడంగురించి, కళాశాల అభివృద్ధి గురించి యాజమాన్యం విలేఖర్ల సమావేశంలో తెలిపి విస్పష్ట పోవడం గమనార్హం" అని వారు తెలిపారు.

కాలేజీ నడుస్తున్నదని పత్రికల వారిని మభ్యపరచడం, యాజమాన్యం ప్రజలను పెడత్రోవ పట్టిస్తున్నదని ఈ కాలేజీ డిసెంబర్ 20 నుండి ఈ నెల 20 వరకు మూసి వేసిన విషయం అందరికీ తెలిసినదే. ఈ నెల 15న యాజమాన్యం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి తల్లి తండ్రుల సమక్షంలో విద్యార్థులు విద్యాసంవత్సరం కోల్పోతున్నారని ఒక వైపు మొసలి కన్నీరు కార్చుతూ యిది జరిగిన 24 గంటలలో కాలేజిని ఈ నెల 28 వరకు మూసివేస్తూ నోటీసు జారీ చేశారని యిది క్షంతవ్యం కానది వారన్నారు.

యాజమాన్యము వారి పత్రికా గోష్టిలో ఎం.ఎల్.ఏ., పాలకవర్గపు సభ్యులు, కార్మిక నాయకుడు శ్రీ పేర్ని కృష్ణమూర్తి వుండి కూడా యాజమాన్యం సక్షాన కార్యదర్శి చేసిన తప్పుడు ప్రకటనలను ఖండించక పోవడం విచారకరం అని యిరువురు నాయకులు అన్నారు.

అంబేద్కర్ యువజన సంఘ సేవా కార్యక్రమం

అమలాపురం, జనవరి 19 (నవవార్త): నెహ్రూ యువ కేంద్రం కాకినాడవారి ఆధ్వర్యంలో దేవగుప్తం అంబేద్కర్ యువజన సంఘం నిర్వహించు జాతీయ యువజన వారోత్సవాల సందర్భంగా పురప్రముఖులు శ్రీ సాదనాల వెంకట్రావు ప్రారంభోత్సవంతో సేవా కార్యక్రమం నిర్వహించారు.

ఈ సేవా కార్యక్రమంలో ఓడలరేవు శ్రీ కళాజ్యోతి యువజన సంఘ సభ్యులు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం 1 గం. వరకూ కొనసాగింది. అనంతరం మధ్యాహ్నం 3 గం.కు దేవగుప్తంజిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన బహిరంగ సభకు క్షేత్ర ప్రసార శాఖ ఆఫీసరు శ్రీ బి.వి. రత్నం అధ్యక్షత వహించగా, కాకినాడ నెహ్రూ యువ కేంద్ర కో-ఆర్డినేటర్ శ్రీ పి.డి. నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేశారు. మరియు పురప్రముఖులు శ్రీ పోతుల స్వామినాయుడు, శ్రీ సాదనాల వెంకట్రావు, శ్రీ ఉండ్రు సుదర్శనరావు, శ్రీ గెడ్డం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సభాధ్యక్షులు మాట్లాడుతూ వారు గతంలో ఈ ఊరు హైస్కూల్‌లో బి.ఇ.డి.గా పనిచేసిన రోజులను ప్రస్తావిస్తూ యువకులకు వారియొక్క అమూల్యమైన సందేశాన్ని యిచ్చారు.

క్రీడల ద్వారా సోదరభావం పెరగాలి

కందుకూరు, జనవరి 19 (నవవార్త) :యువకుల్లో కుల, మత భేదాలు, వర్గవైషమ్యాలు పోటు చేసుకొని, దేశపు మైత్యతకు, సౌభ్రాతృత్వానికి ప్రతిబంధకాలు అవుతున్నాయని వీటిని అధికమించాలంటే నేటి యువతరంలో సోదరభావం ఏర్పడేందుకు క్రీడలు ముఖ్యమైన సాధనాలు కావాలని కందుకూరు డి.ఎస్. పి. శ్రీ యం. శివప్రసాద్ బుధవారం సాయంత్రం డి.వై.ఎస్.ఐ. ఆధ్వర్యంలో జరిగిన క్రీడలపోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానం చేయు సందర్భంలో అన్నారు.

చైనా, జపాన్ మొదలైన దేశాలు సాంకేతికంగాను, ఆర్థికంగానూ ఎంతో అభివృద్ధి దశలో పయనిస్తుంటే మనదేశం మాత్రం జనాభా పెరుగుదలలో అగ్రగామిగా వుంటూ మిగతా విషయాల్లో తిరగమనంలో ఉన్నదన్నారు.

సంక్రాంతి పండుగ సందర్భంగా గత రెండు సంవత్సరాల నుండి డి.వై.ఎస్.ఐ. ఆధ్వర్యంలో క్రీడలను నిర్వహించడం జరుగుతున్నదని సభకు అధ్యక్షత వహించిన డివిజన్ కార్యదర్శి శ్రీ జె. వెంకటేశ్వర్లు తెలిపారు.

సినిమాలు

"ఇద్దరు పెళ్ళాల ముద్దులపోలీసు" రికార్డింగ్ సందర్భంలో అనంటు గోపీనాథ్, అనూష, రేలంగి, రష్మి, వెంకటేశ్వరరావు, చందన్‌రాజ్.

రాజేంద్రప్రసాద్, రేలంగిల 'ఇద్దరు పెళ్ళాల ముద్దులపోలీసు' రికార్డింగ్ ప్రారంభం

ఎవర్‌గ్రీన్ హీరో, నటకిరీటి రాజేంద్రప్రసాద్, ఎం.జి. దర్శకులు రేలంగి నరసింహారావుల కాంబినేషన్‌లో తయారవుతున్న మరో చక్కనిచిత్రం "ఇద్దరు పెళ్ళాల ముద్దులపోలీసు". ఈ చక్కని చిత్రాన్ని సుచిత్ర క్రియేషన్స్ సంస్థ రూపొందిస్తోంది.

'నటరాజేంద్రుడు' ఈ చిత్రంలో ద్విపాత్రాభినయం చేయడం ఒకవిశేషమయితే, ఆ రెండుపాత్రలకు ముగ్గురు నాయికలు నటించడం మరో విశేషం. అనూష, కిన్నెర, రష్మి ఆ ముగ్గురు నాయికలు. మిగిలిన పాత్రలకు వేలు, వై. విజయ, శ్రీలక్ష్మి, కల్పనా రాయ్, కృష్ణచైతన్య యిప్పటివరకు ఎంపికయ్యారు.

ఈ చిత్రం రికార్డింగ్ కార్యక్రమాలు జనవరి 17వ మద్రాసులో ప్రారంభం అయ్యాయి. షూటింగ్ ఫిబ్రవరి 1వ తేదిన విశాఖపట్నంలో ప్రారంభమై, భీమునిపట్నం, అరకులోయ, గంగవరం, గుడిలోవా పరిసరాల్లో ఒకే షెడ్యూల్‌లో పూర్తవుతుంది.

కథ-మాటలు: కాశీ విశ్వనాథ్, సంగీతం: జె.వి. రాఘవులు, కెమెరా: శరత్, కూర్పు: రాజగోపాల్, నిర్వహణ: గోపీనాథ్, అచంట, నిర్మాతలు: ఎన్. వెంకటేశ్వరరావు, జి. చందన్‌రాజ్, కో-డైరెక్టర్: సి.వి. రమణబాబు, స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: రేలంగి నరసింహారావు.

ఆరోజు తొలిపాటగా "అమ్మ నా ముద్దొస్తాంకామో, గుమ్మెత్తే గుత్తొంకామో" అంటూ జాలాది రాసిన పాటను సుశీల, శైలజ పాడగా రికార్డు చేశారు.

- కె. ఉమామహేశ్వరరావు

సర్వమత సమానత్వాన్ని బోధించినవాడు వివేకానందుడు

ఇంకొల్లు జనవరి 19 (నవవార్త): ప్రపంచదేశాల్లో భారతదేశ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపచేసి సర్వమత సమానత్వం గురించి ప్రబోధించిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానందుడని బాపట్ల అర్బన్ లండ్ సైన్స్ కళాశాల లెక్చరర్ శ్రీ ఎమ్. రామకృష్ణారావు అన్నారు. వివేకానందుని జన్మదిన సందర్భముగా ఇంకొల్లులో శ్రీ రామకృష్ణా సేవా సమితి శనివారం సాయంత్రం విష్ణాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

మైనార్టీలరక్షణలో ప్రభుత్వవైఫల్యం

నూజివీడు, జనవరి 19 (నవవార్త) :మన రాష్ట్రంలో మైనార్టీవర్గాలకు రక్షణ కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని రాష్ట్ర వక్ఫ్ బోర్డు మాజీ అధ్యక్షుడు శ్రీ సయ్యద్ అహ్మద్ అలీ, ముస్లిం గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ రహిమాన్, దళిత ముస్లిం అసోసియేషన్ కన్వీనర్ శ్రీ ఎం.ఎస్. షా ఆరోపించారు.

మైనార్టీవర్గాల పరిస్థితి ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ పాలనలో మరింత దిగజారిందని వారు అన్నారు. రాజధానిలో జరుగుతున్న సంఘటనలు మతకలహాలు కాదని వారు స్పష్టంచేశారు.

మతకలహాలు, రాజకీయ దాడుల నుండి తమకు తాము రక్షించుకునేందుకు వర్గభేదం లేకుండా అందరూ సమైక్యంగా ప్రజానంక్షేమాన్ని కాంక్షించి పనిచేసే 'నానుడి'ని ఎన్నుకోవాల్సిన సమయం ఆసన్నమైనదని వారు అభిప్రాయపడ్డారు.

రాష్ట్రంలో ఉర్దూ భాషాభివృద్ధికి గాని, పాఠశాలల స్థాపనకుగాని ప్రభుత్వం తగు చర్యలు గైకొనకపోవడం విచారకరమని వారు అన్నారు. వక్ఫ్‌బోర్డు అభివృద్ధితోపాటు మైనార్టీ వర్గాల శ్రేయస్సుకై ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

విలేఖరుల సమావేశంలో జిల్లా వక్ఫ్‌బోర్డు అధ్యక్షుడు శ్రీ ఎం.ఎ.పి. అన్సర్, విజయవాడ షాహిఇమామ్ శ్రీ సయ్యద్ మక్బుల్, నూజివీడు డివిజన్ మైనార్టీసెల్ అధ్యక్షుడు శ్రీ నజీర్, శ్రీ సర్దార్‌ఖాన్, రామియామసీద్ ఇమామ్ శ్రీ అబ్దుల్ జానీ , శ్రీ మహ్మద్ అలీ, తెలుగుయువత నాయకులు శ్రీ జె.ఎస్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

యు.కాం. కార్యదర్శి అరెస్ట్

గంపలగూడెం మండలం ఊడుకూరులో ప్రజాటెలిఫోన్ గ్రామ సర్పంచ్ నివాస గృహం నుంచి మార్చాలని కోరుతూ స్థానిక టెలికమ్యూనికేషన్స్ సబ్ డివిజన్ అధినేత కార్యాలయం ముందు బైఠాయింపు జరిపిన జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ ఎన్. దయాకర్‌ని ఎ.ఎస్.ఐ. శ్రీ రత్నం అదుపులోనికి తీసుకున్నారు.

ఊటుకూరులో ప్రజాటెలిఫోన్ మార్పు విషయాన్ని సాధ్యమైనంత త్వరలో స్వయంగా పరిశీలించి అధికారులకు తెలియజేస్తామని టెలికమ్యూనికేషన్ సబ్‌డివిజనల్ అధికారి శ్రీ ఎ.కృష్ణారావు చెప్పారు.

రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో 6 గురిమృతి

కందుకూరు, జనవరి 19 (నవవార్త) :ప్రకాశం జిల్లా ఉలవపాడు మండల పరిధిలో జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు వ్యక్తులు దుర్మరణం చెందిన సంఘటన తెలిసింది.

సంక్రాంతి పండుగ ఆనందంతో మన్నేటికోట గ్రామం యానాది కులానికి చెందిన ఒకే కుటుంబ సభ్యులు ముగ్గురు 13వ తేది ఉలవపాడులో సినిమాకు వెళ్ళి తిరిగి వస్తుండగా స్థానిక యం.ఆర్.ఓ. కార్యాలయం వద్ద ఓ గుర్తు తెలియని అంబాసిడార్ కారు అతి వేగంతో వచ్చి ఢీకొనడంతో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించగా మరో యిద్దరు స్వల్పగాయాలకు గురయినారు.

మరణించిన వారిలో చేవూరి కోటయ్య (50) చేవూరి వల్లమ్మ (45) చేవూరి చినలక్ష్మి (12) ఉన్నారు.

మరో ప్రమాదం

ఉలవపాడు మండలం కరేడు గ్రామానికి చెందిన హరిజనులు కరేడు రాంప్ వద్ద వారి గ్రామానికి వెళ్లే బస్సు రావడంతో బస్సు ఎక్కాలనే ప్రయత్నంలో పరుగెడుతుండగా ఒక లారీ వేగంగా వచ్చి మిడిసెల చిన్నసుబ్బులు (50) దరా కొండయ్య (50) దారా వెంకయ్య (55) అనే వ్యక్తులను ఢీకొనగా వారిలో యిద్దరు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. కాగా దారా వెంకయ్య ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించాడు.

ప్రమాదం జరిగిన విషయం తెలియగానే కందుకూరు సి.ఐ. శ్రీ ఆర్. వెంకటేశ్వర్లు ప్రమాదస్థలానికి వెళ్లి కేసు నమోదుచేసి మరణించిన వారి మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సి.ఐ. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జూదరులపై పోలీసుల దాడులు

బందరు, జనవరి 19 (నవవార్త) :సంక్రాంతి సందర్భంగా పలుప్రాంతాలలో పేక, కోడిపందాలు నిర్వహిస్తున్న వారిపై నూజివీడు ఎ.ఎస్.పి. శ్రీ పరదేశినాయుడు, గుడివాడ సి.ఐ. తన సిబ్బందితో కలసి దాడులు జరిపారని, ఆ దాడులలో మొత్తం 119 మందిని అరెస్టు చేయగా రు.27,936-50 లను స్వాధీనం చేసుకున్నారని కృష్ణాజిల్లా ఎస్.పి. తెలిపారు. అరెస్టు చేసిన వారిపై కేసులు నమోదుచేసి కోర్టులో హాజరుపరచారు.

పామర్రులో గురువారం నాడు శ్రీ తమ్మా అప్పిరెడ్డి మెమోరియల్ రిక్రియేషన్‌క్లబ్‌పై నూజివీడు ఎ.ఎస్.పి. శ్రీ పరదేశినాయుడు, పామర్రు, గుడివాడ సి.ఐ. తమ సిబ్బందితో కలసి దాడిచేసి 40 మందిని అరెస్టుచేసి రు. 21,080 లను స్వాధీనం చేసుకున్నారని, కృష్ణాజిల్లా ఎస్.పి. తెలిపారు. వీరిపై కేసులు నమోదుచేసినట్లు ఆయన తెలిపారు.

పొన్నూరులో చోరీ

పొన్నూరు, జనవరి 19 (నవవార్త) : స్థానిక బ్రిలియంట్ ట్యుటోరియల్ కాలేజి ప్రిన్సిపాల్ ఇంటిలో దొంగతనం జరిగిందని తెలిసింది.

ట్యుటోరియల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ షేక్ జిలాని తన ఇంటిలో రాత్రి సమయంలో నిద్రపోతుండగా దొంగలు ఇంటిలోకి ప్రవేశించి తాళం చెవులు తీసుకొని ఇనుపపీరువా తెరచి దానిలో గల ఏడున్నర సవర్ల బంగారు వగలను తీసుకొని పారిపోయారు. ఈ మేరకు పొన్నూరు పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా నేరం నమోదుచేసి పట్టణ సి.ఐ. శ్రీ ఎ. రంగప్రసాదరావు ఆధ్వర్యంలో ఎస్.ఐ. శ్రీ ఎ. వెంకట్రావు దర్యాప్తు చేస్తున్నారు.

సినిమా ముచ్చట్లు

కెమెరా స్విచాన్ చేసిన అక్కినేని నాగేశ్వరరావు.

'యుగళగీతం' చిత్రానికి హరీష్, హేమామాధుర్‌లపై క్లాప్ కొడుతున్న ఎం.ఎస్.రెడ్డి,

ఫణిసుందర్ దర్శకత్వంలో హరీష్, హేమల 'యుగళగీతం' ప్రారంభం

'బంగారుచిలక' టి.వి.సీరియల్ ఫేం ఫణిసుందర్ దర్శకత్వంలో ఆదిత్య ఫిలిం ఎంటర్‌ప్రైజెస్ తలపెట్టిన ప్రేమ కథాచిత్రం 'యుగళగీతం' గురువారం సాయంత్రం అన్నపూర్ణస్టూడియోలో ప్రారంభమైంది. 'ప్రేమఖైది' కథా నాయకుడు హరీష్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో అతని సరసన లొంబాయికి చెందిన మోడల్‌తార హేమామాధుర్ హీరోయిన్‌గా నటిస్తోంది.

"శ్రీకారమా ఇది,ప్రణయమా నీ కావ్యంలో..." అనే పల్లవితోసాగే పాటలోని బిట్‌ను హరీష్-హేమామాధుర్‌లపై ముహూర్తపు షాట్‌గా చిత్రీకరించారు. ఈ షాట్‌కు నిర్మాత, ఎమ్.డి.సి అధ్యక్షులు ఎం.ఎస్. రెడ్డి క్లాప్, డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు కెమెరా స్విచాన్‌చేయగా పద్మాలయా అధినేత జి.హనుమంతరావు దర్శకుడుగా వ్యవహరించారు.

అనంతరం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఫణిసుందర్ చిత్రం గురించి చెబుతూ "ఇది ప్రేమకథాచిత్రం. 'ప్రేమఖైది' హిట్ ఇచ్చిన హరీష్ మా కథానాయకుడు కావడం అదృష్టం. తొలిసారి మేము లొంబాయికి చెందిన మోడల్‌తార, గతంలో కొన్ని హిందీచిత్రాల్లో బాలనటిగా చేసిన హేమామాధుర్‌ను తెలుగుకు పరిచయం చేస్తున్నాం! ఈ చిత్రానికి ఆకెళ్ళగారు, సీతారామశాస్త్రి గారు చేస్తున్న కృషి మమ్మల్ని మరింత ఉత్సాహపరిచింది. 5 పాటలు మద్రాసులో రికార్డుచేశాం. షూటింగ్ ప్రస్తుతం మరో రెండురోజులుచేసి ఫిబ్రవరి మధ్య నుంచి ఒకేషెడ్యూల్‌లో పూర్తిచేస్తాం. మే మొదటివారంలో చిత్రం రిలీజ్‌చేసే ఆలోచనలో వున్నాం" అన్నారు.

హీరో హరీష్ మాట్లాడుతూ ఈ చిత్రంలో పాటలు తనకు బాగానచ్చాయని, 'ప్రేమఖైది' కి చేసినట్లు ఈ చిత్రానికి కూడా తను కష్టపడి మంచి ఫలితం కోసం కృషిచేస్తానన్నాడు.

వల్లభనేని జనార్దన్, బ్రహ్మానందం, పి.ఎల్.నారాయణ, శుభ, శ్రీలత, చంద్రకాంత్ ఇప్పటివరకు ఇతర పాత్రలకు ఎంపికైన ఈ చిత్రానికి మాటలు: ఆకెళ్ళ, పాటలు:సీతారామశాస్త్రి, కళ: తోటతరణి, నృత్యాలు:శ్రీచక్ర, ఎడిటింగ్:ఎ.శ్రీకరప్రసాద్.

సంగీతదర్శకుడుగా బి.ఆర్.సురేష్, ఛాయాగ్రాహకుడుగా మధుమహాంకాళి తొలిసారి పరిచయమవుతున్న ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ నిర్మాత:వెంపరాల శైలజ, నిర్మాతలు రఫీక్ ఖిమాని, షఫీక్ ఖిమాని, కథ-స్క్రీన్‌ప్లే- దర్శకత్వం: ఫణిసుందర్. (బాబురావ్)

పరమశివుడు

గ్రామాలలో పెత్తందార్లు మానభంగాలు, హత్యలు చేస్తుండడమే తప్ప వారికి వేరేవనులుండవని అనలు గ్రామీణులకు నమ్మకాలే లేవని మన తెలుగు సినిమాలు అలవాటుగా నిరూపిస్తున్నాయి. అక్రమాలు చేస్తూ అమాయకులను జైలు పాలుచేయడం, ఆ బాధితులు పగలట్టి చట్టానికి చిక్కనివిధంగా విలన్లను హతమార్చడం యీ చిత్రకథల ప్రధాన యితివృత్తం.

రాంప్రసాద్ ఆర్ట్స్ తీసిన తాజాచిత్రం 'పరమశివుడు' యీ కోవకు చెందినదే. తల్లిదండ్రులెవరో తెలియని ఒక వసివాడిని ఆ వూరు పెంచి పెద్దచేసింది. శివయ్య అని అంతా పిలుస్తారు. పెద్దవాడయ్యాడు. గౌరిని ప్రేమించాడు. పెండ్లిచేసుకున్నాడు. కాని ఆ వూరుకు క్రొత్తగా వచ్చిన అందమైన లేడీడాక్టర్‌మీద విలన్ బుజ్జలు కన్నుపడింది. గౌరి ప్రసవవేదనవార్త విని ఆ డాక్టరు పరుగునవచ్చింది.

అదే సమయంలో బుజ్జలు తన ముఠాతో వచ్చిపడ్డాడు. రాత్రివేళ, తోరు నవర్వం. ఎలాగో పురుడు పోసింది. కాని ఆ డాక్టర్ని మానభంగం చేశాడు విలన్. అడ్డువచ్చిన గౌరిని విలన్ అనుచరుడు పాపారావు పొడిచివంపాడు.లేడీడాక్టరు ఆ సంఘటనతో పిచ్చిదైపోయింది. శివుడు తిరిగివచ్చాడు అదే సమయంలో.ఆ నేరం నేర్పుగా అతనిపై మోపాడు విలన్. దీర్ఘకాలం జైలుశిక్ష పడింది. తిరిగివచ్చాడు.

కన్నకూతురు సీతను చూసి సంబరపడ్డాడు. కాని ఆ పిల్ల త్రోసివుచ్చింది. నిజం నిలకడమీద తెలిసింది. హీరో ఎలా ప్రతికారం తీర్చుకున్నాడు?

కథ చాలాపాతదే. కథనం అంతకంటే చప్పగా నీరసంగా సాగింది. రొటీన్‌గా వచ్చే ఫార్ములా చిత్రమే. కృష్ణ, రామిరెడ్డి, ఆనందబాబు, బాబుమోహన్, రాధ, రమ్యకృష్ణ, అర్చన మున్నగువారు నటించారు. 'ఏ జన్మబుణమో.... ఏ పుణ్యఫలమో' అనే పాట బాణీ, చిత్రీకరణ తీరు బాగున్నాయి.

చిత్రానికి దర్శకుడు అనిల్‌కుమార్, నిర్మాత రామలింగేశ్వరరావు,పంపిణీ సవతేజాపిక్చర్స్. ఈ చిత్రం దీపక్, రాజేశ్వర్, శ్రీరమణ, ఆరాధన, అమరావతి, గంగ థియేటర్లలో విడుదలైనది. (డి.కె.ఎం.)

ముఖ్యమంత్రికి యూత్ కాంగ్రెసు వినతిపత్రం

హైదరాబాద్, జనవరి 20: రాష్ట్రంలో యూనివర్సిటీల గ్రాంట్స్ కమిషన్ ఏర్పాటు కొరకు తీవ్రంగా కృషి చేస్తున్నరాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి పలు విశ్వవిద్యాలయాల విద్యార్థులు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

అంతేకాకుండా శ్రీ నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి ప్రతి యూనివర్శిటీకి పునరుద్ధరించబడిన 'బోర్డు ఆఫ్ మేనేజ్‌మెంటు ఆఫ్ యూనివర్సిటీ'ని వెంటనే ఏర్పాటు చేయవలసిందిగా కోరుచున్నామని యువజన కాంగ్రెసు నాయకులు శ్రీ శశిధర్ రెడ్డి, శ్రీ ఎం. నాగేశ్వరరావు తెలిపారు.

గతంలో ఉన్నటువంటి ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ స్థానంలోనే ఈ బోర్డు ఆఫ్ మేనేజ్‌మెంటు ఆఫ్ యూనివర్శిటీస్‌ని పునరుద్ధరించారు. కాని వీటిని ఇప్పటివరకు ఏర్పాటు చేయకపోవటం శోచనీయం.

విశ్వవిద్యాలయాల్లో లెక్చరర్‌ల నియామకాలు వివిధ శాఖల్లో ఖాళీలుగా వున్నటువంటి ఉద్యోగాలు భర్తీ చెయ్యాలంటే వెంటనే ఈ బోర్డ్‌ఆఫ్ మెనేజ్‌మెంట్ ఆఫ్ యూనివర్శిటీస్ ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఎంతో కలదు.

అదే విధంగా విశ్వవిద్యాలయాల్లో గతంలో వున్నటువంటి సెనేట్, సిండికేట్‌లను పునరుద్ధరించి అందులో విద్యార్థి నాయకులకు స్థానం కల్పించగలరని విజ్ఞప్తి చేస్తున్నాం అని వివరించారు.

'గ్యాంగ్ లీడర్' నుంచి గల్ఫ్ యుద్ధం వరకు...



వాషింగ్టన్, జనవరి 20: గల్ఫ్‌లో జరగకూడదనుకున్నది జరగడం మొదలైంది. యావత్ ప్రపంచం పదేపదే చేసిన విజ్ఞప్తులన్ని త్రోసివుచ్చిన సద్దాం ఇప్పుడు గల్ఫ్‌లో యుద్ధ మేఘాల మధ్య చిక్కుకుపోయాడు.. గం సందర్భంగా సద్దాం హుస్సేన్ పుట్టుపూర్వాలు, అతడికి సంబంధించిన మరికొన్ని వివరాలు తెలుసుకోవడం పాఠకులకు ఆసక్తికరమవుతుంది.

సద్దాం హుస్సేన్ 1937 ఏప్రిల్ 28న బాగ్దాద్‌కి ఉత్తరంగా 100మైళ్ళ దూరంలో వున్న తిక్రిత్ పట్టణంలో సొంత భూమిలేని రైతు కుటుంబంలో జన్మించాడు. అతడి బాల్య జీవితానికి సంబంధించి పరస్పర విరుద్ధమైన వివరాలు ప్రచారంలో వున్నాయి. సద్దాం తండ్రి మరణం అనంతరం అతడి తల్లి 'సుభా' పునర్వివాహం చేసుకున్నట్టు, ఇబ్రహీం హసన్ అనే అతడి 'మారుటి తండ్రి' అతడిని ఎప్పుడూ దూషించేవాడని ఆ వివరాల వల్ల తెలుస్తోంది.

1947లో సద్దాంని బాగ్దాద్‌లో వుంటున్న అతడి తల్లి సోదరుడైన ఖైరల్లా తుల్ఫా దగ్గరకు పంపించారు. 1941లో నాజీ అనుకూల, బ్రిటిష్ వ్యతిరేక చర్యకు పాల్పడినందుకు ఈ ఖైరల్లా గారిని ఇరాక్ సైన్యం నుంచి తొలగించారు. సద్దాం తొలి రాజకీయ దృక్పదంమీద ఖైరల్లా ప్రభావం బలీయంగా వున్నట్టు కనిపిస్తోంది. ఈ ప్రభావం వల్లనే అతడిలో బ్రిటిష్ వలసవాదంపట్ల విద్వేషభావం, 1932 నుంచి ఇరాక్‌లో బ్రిటిష్ పాలకులు నెలకొల్పిన 'హాషెమైట్' ప్రభుత్వం పట్ల క్రోధం ఏర్పడినట్టు పరిశీలకులు భావిస్తారు. బాగ్దాద్ మిలిటరీ అకాడమీలో ప్రవేశానికై సద్దాం ఒక పర్యాయం చేసిన ప్రయత్నం ఫలించలేదు. ప్రవేశ పరీక్షలో అతడు తప్పడంతో సైన్యంలో చేరాలనే సద్దాం ఆశ నెరవేరలేదు. సైన్యంలోఎన్నడూ పని చేయలేకపోయినా సద్దాం సైనికదుస్తులు, తుపాకుల పట్ల మోజు పెంచుకున్నాడు. కొన్నాళ్ళ తర్వాత.... తనకు అదికారం లభించగానే సద్దాం తనను తాను 'ఫీల్డ్ మార్షల్'గా ప్రకటించుకున్నాడు.

సద్దాం బాల్యంలోకి ఒకసారి వెళితే... అతడు తన 16వ ఏట స్కూలుకు 'గుడ్‌బై' కొట్టి బాగ్దాద్‌లో నివసించే పేద 'తిక్రితి'కుర్రాళ్ళ గ్యాంగ్‌కి లీడర్‌గా మారిపోయాడు. అతడు 16ఏళ్ల వయసులోనే తొలి హత్యకు పాల్పడ్డాడని కొన్ని ఆధారాల వల్ల తెలుస్తోంది.

19ఏళ్ళ వయసులో సద్దాం ఈజిప్షియన్ నాయకుడైన నాజర్ ఆరబ్ ప్రపంచాన్ని ఏకం చేయడానికి జరుపుతున్న కృషిని చూసి ఉత్తేజితుడయ్యాడు. 1957లో సద్దాం రాడికల్ 'బాత్' (రినైసెన్స్) పార్టీలో చేరాడు. సద్దాం సార ధ్యంలోని 'గ్యాంగు' ఆ పార్టీకి 'కండబలాన్ని' చ్చింది. రాజకీయ హింసను చక్కగా నిర్వహించగలగడమనే ప్రత్యేక లక్షణం సద్దాం రాజకీయ జీవితానికి చుక్కాని అయింది!

1958లో ఇరాక్ రాజు '2వ ఫైసల్'ను జనరల్ అబ్దుల్ కరీమ్ ఖాసిం పదవీచ్యుతుణ్ణి చేశాడు. కాగా, ఖాసిం 'కమ్యూనిస్టు మద్దతుదారుడైన' ఒక వ్యక్తిని చంపడంతో సద్దాం తొలి రాజకీయ హత్యకు పాల్పడినట్టు నమోదైంది. ఆ 'ఖాసిం మద్దతుదారుడు' సద్దాంకి సొంత బావమరిది కూడా! అటుతర్వాత 1959 అక్టోబరు 7న సద్దాం జనరల్ ఖాసింని హత్యచేయడానికి విఫల యత్నం చేశాడు. అప్పటికి 22ఏళ్ళ వయస్సులో ఉన్న సద్దాం.... ఆ హత్యా ప్రయత్నంలో తన కాలలో దిగిన ఒక తూటాను మరకత్తితో పెకలించి తీసిపేశాడని అధికారిక సమాచారం తెలుపుతోంది.

అటుపిమ్మట సద్దాం సిరియాకి పారిపోయి అక్కడినుంచి కైరో చేరుకున్నాడు. కైరోలో నాలుగేళ్ళపాటు అతడిని నాజర్ ప్రభుత్వం పోషించింది. కైరోలో వుండగానే సద్దాం తన తల్లి గారి సోదరుడైన ఖైరల్లాగారి కుమార్తె 'సజీదా'ని వివాహం చేసుకున్నాడు. 24వ ఏట అతడు తన హైస్కూలు విద్యను పూర్తిచేశాడు. ఈ లోగానే ఇతడు కైరోలో రెండు పర్యాయలు ఈజిప్షియన్ పోలీసుల చేతిలో అరెస్టయ్యాడు.

1963లో 'బాత్ పార్టి' ఇరాక్‌లో జనరల్ ఖాసింని పదవీచ్యుతుణ్ణి చేసిన తర్వాత సద్దాం మళ్ళీ ఇరాక్ చేరుకున్నాడు. 'బాత్ పార్టి'వారి 'టార్చర్ ఛాంబర్' (మనిషిని హింసించే చోటు)– 'కనల్ అల్ నిహాయ్యా'లో సద్దాం హుస్సేన్ 'టార్చరర్ అండ్ ఇంటరాగేషన్' పదవిని చేపట్టాడు. 1958లో ఈ 'ఛాంబర్'లోనే పైసల్ రాజుని, అతడి కుటుంబాన్ని హతమార్చారు.

మురాతత్వంతో బలహీనపడి 'బాత్ పార్టీ'ని 1963 నవంబరు 18న ఇరాక్ సైన్యం అధికారం నుంచి తొలగించింది. 1964లో సద్దాంని అరెస్టు చేసి రెండేళ్ళపాటు జైలులో పెట్టారు. అయితే 1966లో అతడు జైలునుంచి తప్పించుకున్నాడు. ఆ తర్వాత సద్దాం 'బాత్ ఇంటర్నల్ సెక్యూరిటీ ఫోర్సెస్'ని నెలకొల్పాడు. 'జపోత్ హసీన్' అనే ఈ సంస్థ పార్టీ శత్రువులను నిర్మూలించడం, పార్టీ సభ్యులలో విధేయతను కనిపెట్టి చూడడం చూసేది.

సద్దాం హుస్సేన్

1968లో జరిగిన ఒక తిరుగుబాటులో మళ్ళీ 'బాత్ పార్టీ' అధికారానికి వచ్చింది. సద్దాం నాయకత్వంలోని 'సెక్యూరిటీ' బలగాలు 'బాత్' పార్టీకి చెందని సైన్యాధికారులను ఏరివేశారు! సద్దాం 'కజిన్' అయిన జనరల్ అహ్మద్ హసన్ అల్ బకర్ దేశాధ్యక్షుడయ్యారు.

అయితే, ఈ ప్రభుత్వంలో సద్దాం అన తికాలంలోనే 'మిక్కిలి బలవంతుడు'గా రూపొందాడు. అతడి నేతృత్వంలోని 'రహస్య పోలీసులు' రాజకీయ అసమ్మతివర్గాన్ని అతి నిర్దాక్షిణ్యంగా హింసించేవారు.

1979 జులై 16న సద్దాం తన 'కజిన్' అయిన అల్‌బకర్‌ని పదవీచ్యుతుణ్ణి చేసి... ఇరాక్‌ని తన హస్తగతం చేసుకుని, అడ్డు వస్తారనుకున్న అనేకమంది సీనియర్ అధికారుల్ని 'సైరింగ్ స్క్వాడ్'తో నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపించాడు. సద్దాం స్వయంగా 22మందిని చంపినట్టు కూడా చెబుతారు. ఇరాన్-ఇరాక్ యుద్ధానికి సంప్రదింపుల ద్వారా పరిష్కారం కనుగొనేందుకై సద్దాం కొన్నాళ్ళపాటు అధికారం నుంచి తప్పుకుంటే బాగుంటుందని సూచించిన తన ఆరోగ్యశాఖ మంత్రి రియాద్ ఇబ్రహీంని 1982లో సద్దాం హుస్సేన్... మంత్రివర్గ సమావేశంలో స్వయంగా చంపివేశారు!

సద్దాం చాలావరకు ఒంటరితనంతో జీవితం గడుపుతుంటాడు. ప్రజలలో కలవడానికి ఇతడు అంతగా ఇష్టపడడు. సద్దాం మీద ఇప్పటికీ అనేక పర్యాయాలు హత్యా ప్రయత్నాలు జరిగినట్టు తెలుస్తోంది.

ఆ మ్టే ఆందోళనకు మేనకమద్దతు?

న్యూఢిల్లీ, జనవరి 20: నర్మదా నదిపై నిర్మిస్తున్న సర్దార్ సరోవర్ ప్రాజెక్టుకు అడ్డం గొట్టి నిమిత్తం జల సమాధి కావటానికి సైతం సిద్ధమని ప్రకటించిన ప్రముఖ సంఘ సేవకుడు బాబా ఆమ్టే ఆరోగ్య పరిస్థితి నానాటికీ విషమిస్తున్నది. ఆయన వెంట ఆరు వేల మంది గిరిజనులు మాత్రం వున్నారు. వీరంతా ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులయ్యేవారు. ఇలా నిర్వాసితులయ్యేవారు నర్మదా లోయలో లక్షమందికి పైగా వున్నారు.

వారి గోడును రాజకీయ నాయకులు గానీ, గుజరాత్, మధ్యప్రదేశ్ రైతులు గానీ పట్టించుకోకపోవటంతో బాబా ఆమ్టే రంగంలోకి దిగవలసి వచ్చింది.

ప్రపంచంలోని అతి పెద్ద ఆనకట్టగా రూపొందనున్న సర్దార్ సరోవర్ ప్రాజెక్టు క్రింద 67 వేల హెక్టార్ల అతిపిలు పైన అటవీ భూమి ముంపుకు గురి అవుతుంది. అయితే ఈ ఆనకట్ట గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలోని అనేక వేల హెక్టార్ల బంజరు భూమిని సాగులోకి తీసుకొనిరాగలదని, అంతేకాక అనేక వేల మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసి పరిసర రాష్ట్రాలకు అందజేయగలదని ప్రభుత్వం చెబుతోంది. అయితే నిపుణులు ఈ అభిప్రాయంతో ఏకీభవించటంలేదు. ఖర్చుకూ ప్రయోజనానికీ మధ్య వుండదగు దామాషాకు సంబంధించి ప్రణాళికా సంఘం నిర్ణయించిన దానికన్న ఈ ప్రాజెక్ట్ దామాషా .9 శాతం తక్కువగా వుందని అధ్యయనంలో వెల్లడి అయింది.

పెట్టుబడికి తగిన ఫలితాన్నివ్వకపోగా అమూల్యమైన అటవీ సంపదను నాశనం చేసి లక్షలాది గిరిజనులను నిర్వాసితులను చేసే ఈ ప్రాజెక్ట్‌ను నిరోధించటానికి పూనుకున్న బాబా ఆమ్టే ఆరు వేల మంది గిరిజనులతో కలిసి మధ్యప్రదేశ్, గుజరాత్ సరిహద్దు డాము నిర్మించే స్థలానికి చేరువలోగల ఫెర్‌కువా గ్రామం చేరుకున్నారు. నిర్మాణస్థలంలో బైఠాయించి పనికి ఆటంకం కలిగించాలన్నది సత్యాగ్రహుల లక్ష్యం.

ఈ సత్యాగ్రహులను నిరోధించటానికి గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ ఛిమన్‌భాయ్‌పటేల్ భారీఎత్తున సన్నాహాలు చేశారు. 5000 మంది పోలీసులను నియోగించారు. ఆయన తాబేదార్లు మరో 20 వేల మందిని ప్రతిరోజూ ప్రభుత్వ బస్సుల్లో తీసుకొని వచ్చి బాబా ఆమ్టే ఉద్యమానికి వ్యతిరేకంగా, ఆనకట్టకు అనుకూలంగా నినాదాలు చేయిస్తున్నారు. వీరంతా పట్టణ ప్రాంతాలకు చెందినవారు. కొందరు విద్యార్థులు. వీరికి ఉచిత ప్రయాణ సదుపాయాలతో పాటు రెండు పూటలా భోజన, ఫలహారాలేకాక రు. 20 చొప్పున బేటా కూడా ఇస్తున్నట్లు తెలుస్తున్నది. ప్రొద్దుగుంకగానే వీరందరినీ వారివారి స్వస్థానాలకు చేర్చి మరునాడు ప్రొద్దులు మళ్ళీ తీసుకొస్తున్నారు.

ఆమ్టే ఆయన వెంట వచ్చిన గిరిజనులు అటవీ ప్రాంతంలోనే గుడారాలు వేసుకున్నారు. విపరీతమైన చలిలో గజగజ వణికిపోతున్నా తమ సర్వస్వాన్ని తుడిచిపెట్టే ప్రాజెక్ట్‌ను అడ్డం గొట్టాలన్న సంకల్పబలంతో వంటిదిగితో వున్నారు.

"ప్రభుత్వం మమ్మల్ని హైరానన పెడుతున్నది. మమ్మల్ని ముందుకు పోనివ్వదు. అరెస్టూ చెయ్యదు. చలిబాధకు నేనిక్కడ ప్రాణాలు వదిలితే ఆ బాధ్యత ప్రభుత్వందే. ప్రజలే ప్రభుత్వాన్ని అభిశంసిస్తారు" అన్నారు శ్రీ ఆమ్టే.డిసెంబర్ 31 నుంచి ముందుకు సాగటానికి గుజరాత్ ప్రభుత్వం కల్పించిన ఆటంకాల కారణంగా ఫెర్‌కువాలో మకాం చేస్తున్న శ్రీ ఆమ్టే రెండు రోజుల క్రితం తీవ్ర అస్వస్థతకు గురియై స్పృహతప్పి పడిపోయారు. ఆ తరువాత ఆయన కొంత కోలుకున్నారు. ఆయన చికిత్స నిమిత్తం గుజరాత్ ప్రభుత్వం బరోడా నుంచి నలుగురు డాక్టర్లను పిలిపించిందిగాని వారిచేత పరీక్ష చేయించుకోవటానికి శ్రీ ఆమ్టే నిరాకరించారు.

శ్రీ ఆమ్టే చేపట్టిన కారణం మొదల ప్రజలకు, ముఖ్యంగా రైతులకు, ఓట్ల రాజకీయాలలో తలమునకలయ్యే రాజకీయనాయకులకూ ఎంతమాత్రం సానుభూతిలేదు. ఆమ్టేకు వ్యతిరేకంగా జనతాదల్(ఎస్)కు చెందిన గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ ఛిమన్‌భాయ్‌పటేల్, బి.జె.పి.కి చెందిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సుందర్‌లాల్ పట్వా చేతులు కలిపారు. ఉభయులకూ ఓట్లు కావాలి. నర్మదా లోయలో మునిగిపోయే అటవీ భూములుగానీ, నిర్వాసితులయ్యే గిరిజనులుగానీ వీరికి పట్టలేదు.

అయితే శ్రీ ఆమ్టే సత్యాగ్రహానికి అనుకోని దిశనుంచి అనుకోని పద్ధతిలో మద్దతు లభించిందని తెలుస్తున్నది. ఈ మద్దతు శ్రీమతి మేనకా గాంధీ ఆధ్వర్యానగల పర్యావరణశాఖ ద్వారా లభించింది.

1987లో సర్దార్ సరోవర్ ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణశాఖ కొన్ని షరతులకు లోబడి అనుమతి యిచ్చింది. అయితే ఈ షరతులలో ఏ ఒక్కటీ ఇంతవరకూ నెరవేర్చబడలేదు.

వచ్చే ఏప్రిల్ నాటికి ఈ షరతులను నెరవేర్చని పక్షంలో సర్దార్ సరోవర్‌కు ఇచ్చిన అనుమతిని ఉపసంహరిస్తామని హెచ్చరిస్తూ పర్యావరణశాఖ గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలకు లేఖలు వ్రాసింది.

ఈ లేఖలు సహజంగానే శ్రీమతి మేనకా గాంధీకి, గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ ఛిమన్‌భాయ్‌పటేల్‌కూ మధ్య సంఘర్షణకు దారితీయగలవని పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ ఘర్షణలో శ్రీ పటేల్‌పై శ్రీమతి గాంధీ విజయం సాధించే అవకాశం ఎంతమాత్రం లేదనీ, శ్రీ వి.పి. సింగ్ హయాంలో ఎదురైన అవమానకర పరిస్థితులే శ్రీమతి మేనకకు తిరిగి ఎదురుకాగలవని జనతాదల్(ఎస్) నాయకులు అంటున్నారు. ప్రధాని శ్రీ చంద్రశేఖర్ ఛిమన్‌భాయ్‌పై ఆధారపడి వుండటమూ, ఓట్ల సేకరణకు శ్రీ ఛిమన్‌భాయ్ సర్దార్ సరోవర్ నిర్మాణంపై ఆధారపడి వుండటమూ యిందుకు కారణం.

సర్దార్ సరోవర్

సర్దార్ సరోవర్‌కు 1987లో అనుమతి యిచ్చే సందర్భంగా కేంద్ర పర్యావరణ శాఖ గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ఫలానా గడువులోగా ఫలానా పనులు పూర్తి చేయాలని షరతులు విధించింది. గడువును రెండుసార్లు పొడిగించినా ఒక్క షరతూ నెరవేర్చబడలేదు. రెండవసారి యిచ్చిన గడువు 1989 డిసెంబర్ 31తో తీరిపోయింది. ఇప్పుడు గడువును 91 ఏప్రిల్‌కు పొడిగిస్తూ ఈ లోపున షరతులు నెరవేర్చని పక్షంలో అనుమతిని ఉపసంహరించటం జరుగుతుందని మరోసారి గడువు పొడిగించే ప్రశ్న లేదని పర్యావరణ శాఖ స్పష్టం చేసింది. షరతులు నెరవేర్చటానికి సంబంధించి ఏ ఒక్క రాష్ట్రప్రభుత్వం ప్రాథమికమైన పనులు సైతం చేపట్టనందున ఏప్రిల్ లోపున షరతులు నెరవేర్చే అవకాశం లేనేలేదని అంటున్నారు.

పర్యావరణ శాఖ విధించిన షరతులలో ఆయకట్టు ప్రాంతం అభివృద్ధి, నిర్వాసితుల పునరావాసం మున్నగునవి ఈ షరతులలో వున్నాయి.

సర్దార్ సరోవర్ ప్రాజెక్ట్ వల్ల 21,024 కుటుంబాలు నిర్వాసితమౌతాయని అంచనా. ఇందులో 14,994 కుటుంబాలు మధ్యప్రదేశ్‌లో వున్నాయి. ఆయకట్టు ప్రాంతం అభివృద్ధి సందర్భంగా కాలువలు త్రవ్వేటప్పుడు ఎన్ని కుటుంబాలు నిర్వాసితులు అవుతాయో యింతవరకూ లెక్కతేల్చలేదు. ప్రత్యామ్నాయ ప్రాంతాలను అడవుల పెంపకానికి కేటాయించే సందర్భంగా మరెన్ని కుటుంబాలు నిర్వాసితమౌతాయన్న విషయంలోకూడా మూడు రాష్ట్రప్రభుత్వాలవద్ద ఎలాంటి లెక్కలూ లేవు. పరివాహిక ప్రాంతం నుంచి ఒండ్రుమట్టి భారీఎత్తున కొట్టుకురాకుండా చూడటానికి తగుచర్యలు యింతవరకూ తీసుకోలేదనీ, అందువల్ల సర్దార్ సరోవర్‌లో ఒండ్రు మేట నానాటికీ అధికమై దివరికి ఆశించినదానికన్నా చాలా తక్కువ నీరు నిల్వతేలే పరిస్థితి ఏర్పడగలదనీ అభిజ్ఞులు అంటున్నారు.

అయితే ఈ విషయాలను సాకల్యంగా పరిశీలించి తగు నిర్ణయాలు చేసే ఓపిక, తీరిక రాష్ట్రప్రభుత్వాలకు లేదనీ, ప్రాజెక్టు పేరిట ఓట్లు సంపాయించటమే తక్షణ లక్ష్యంగా కనిపిస్తున్నదిగాని దీర్ఘకాల ప్రయోజనాలను ఎవరూ ఆలోచిస్తున్నట్లు కనపడదనీ పరిశీలకులు భావిస్తున్నారు.

యువకాంగ్రెస్ ప్రధానకార్యదర్శిగా వెంకటేశ్

హైదరాబాద్, జనవరి 20: రంగారెడ్డిజిల్లా యువజన కాంగ్రెస్(ఐ) ప్రధాన కార్యదర్శిగా శ్రీ జక్కుపల్లి

వెంకటేశ్‌ను యువజన కాంగ్రెస్(ఐ) అధ్యక్షులు శ్రీ పి.సుధీర్‌కుమార్ నియమించారు. కొత్తపేట నివాసి అయిన శ్రీ వెంకటేశ్ యువజన కాంగ్రెస్ క్రియాశీలక కార్యకర్తగా మలక్‌పేట, మెడ్చల్ నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేశారు. (పి)

టి.వి. 21-1-91 సోమవారం

- ఉ. 7.00 ఉదయంప్రసారాలు
- 9.00 టెలిస్కూల్
- మ. 1.00 ఉన్నతవిద్యా కార్యక్రమాలు
- 2.00 మధ్యాహ్నంప్రసారాలు
- 4.00 ఉన్నతవిద్యా కార్యక్రమాలు
- సా. 5.30 నాట్యరవళి- సుషమ్నమూర్తి- కూచిపూడినాట్యం
- 6.00 కరెంట్ ఎఫైర్స్
- 6.15 కళావాహిని
- 6.30 వయోజనవిద్యా కార్యక్రమం
- 6.45 వ్యవసాయదారుల కార్యక్రమం
- 7.00 కిట్టిగాడు-సీరియల్
- 7.30 వార్తలు
- 7.45 సింగారి-టెలిఫిలిమ్ 2వ భాగం

జాతీయకార్యక్రమాలు

- 8.40 నమాచార్
- 9.00 గుల్‌గుల్లన్‌గుల్ఫామ్-సీరియల్
- 9.30 దిన్యాన్
- 9.50 ఆజ్‌కల్-హిందీలో కరెంట్ ఎఫైర్స్ కార్యక్రమం
- 10.20 ఇందిరాగాంధీగోల్ట్‌కప్ వాకోత్సవమెంట్ విశేషాలు
- 10.50 జాతీయసంగీత కార్యక్రమం- హిమాద్రిభూషణ్‌బాగ్-సితార్
- 11.20 ఎగెనెస్ట్‌అల్ ఆడ్స్-డాక్యుమెంటరీ

నిజాం చక్కెర ఫ్యాక్టరీ యాజమాన్యం రైతాంగ వ్యతిరేకధోరణి విడనాడాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 20: కరీంనగర్ జిల్లాలోని ముత్యంపేట నిజాం చక్కెర ఫ్యాక్టరీ పరిధిలోని గ్రామ సర్పంచులతో ఫ్యాక్టరీ అధికారులు సమావేశమై వారిలో నమ్మకాన్ని కలిగించాలని భారతీయ శాసనసభాపక్షం నాయకుడు శ్రీ సి. హెచ్. విద్యాసాగర్‌రావు డిమాండ్ చేశారు.

ఫ్యాక్టరీకోసంలో ఉన్నరోడ్డుల మరమ్మత్తుకొరకు వసూలు చేస్తున్న డబ్బుని ఇతర ప్రాంతాలలో ఖర్చు చేస్తున్నారని, దీనివలన రైతులు పండించిన చెరుకును ఫ్యాక్టరీ వరకు తీసుకుపోవడంలో నానా ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆయన తెలిపారు.

ఫ్యాక్టరీకి అవసరమైన భూములిస్తే హరిజనుల నుంచి సేకరించి, వారికి ఉద్యోగావకాశాలు కల్పించలేదనీ, దీనిపై వెంటనే విచారణ జరిపించాలని ఆయన కోరారు. ఫ్యాక్టరీస్థాయిని కూడా పెంచాలని ఆయన కోరారు.

రైతులు పండించే పంటరకాలపై ఆంక్షలు విధించడం వలన రైతులు నష్టపోతున్నారనీ, ఏరకం చెరుకుపంటను పండించాలనే అధికారం రైతులకు వుండాలని ఆయన కోరారు.

రైతులకు డబ్బు చెల్లించడంలో కూడా యాజమాన్యం జాప్యం చేస్తున్నారనీ, డబ్బుకు బదులు కూడా చెల్లించాలని శ్రీ రాజేశ్వరరావు డిమాండ్ చేశారు.

EDUCATIONAL

కరస్పాండెన్సు ద్వారా డాక్టర్లుకండి. వివిధ మెడికల్ కోర్సులు ఆర్.ఎం.పి./ఫార్మసిస్ట్, డిగ్రీలు, డిప్లమోలు, వివరములకు: Principal, V.E.H. Medical College, Kazipur, Patna-800004 (Bihar)కి వ్రాయండి.

6వ సిటి సివిలు కోర్టు మద్రాసు

IA 7524/89, OS 3504/89

ఆకుల అండ్ కో.....వాది

(vs)

వి. దశరధరామనాయుడు మరియు 6 మంది..... ప్రతివాదులు

To,

1) వి. వెంగోపాల్‌నాయు

కార్లలోవద్దు; అంతాబస్సుల్లో తిరగాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 20:

గల్ఫ్‌యుద్ధం భీకరంగా జరుగుతున్నందు వల్ల త్వరలో ఇంధనపు కొరత ఏర్పడే అవకాశముందనీ కనుక ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులు, అధికారులు కార్లలో కాకుండా బస్సుల్లో తిరుగుతూ ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన అవసరముందని కాంగ్రెస్‌పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ రత్నాకర్‌పాండే సూచించారు.

ఇవాళ జరిగిన పత్రికాప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ రత్నాకర్‌పాండే పైవిధంగా చెప్పారు. గల్ఫ్ యుద్ధనివారణకు తృతీయశాంతిదూతగా భారత్ ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమయిందనీ, ప్రధాని శ్రీ చంద్రశేఖర్ ఈవిషయంలో పొరపాటుపాలని ఆయన సలహా ఇచ్చారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి శ్రీ శరద్‌పవార్ ఇచ్చిన రాజీనామాను వెంటనే ఆమోదించి కొత్త నాయకుణ్ణి ఎంపిక చేయాలని ఆయన అధిష్ఠానవర్గాన్ని కోరారు.

శ్రీ మర్రి చెన్నారెడ్డికి అహంకారం, గర్వం పెరిగిపోయిన కారణంగానే అధిష్ఠానవర్గం ఆయన్ని ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించిందనీ, శ్రీ జనార్దనరెడ్డికి ప్రజలలో సంబంధాలు ఎక్కువగా వున్నందువల్లే ముఖ్యమంత్రిగా నియమించిందనీ ఆయనకు అధిష్ఠానవర్గం ఆశీస్సులు పుష్కలంగా వున్నాయని శ్రీ పాండే అన్నారు.

పాతబస్తీలో అల్లర్లు, మతకలహాలు చెరరేగటానికి కారకులు పెట్రోడాలర్ల ఏజెంట్లు, అమెరికా ఏజెంట్లేనని ఆయన ఆరోపించారు. మతోన్మాదులకు, నక్సలైట్లకు విదేశాలనుంచి నిధులు అందుతున్నాయని కూడ ఆయన ఆరోపించారు.

దేశంలో శ్రీ రాజీవ్‌గాంధీని మించిన నాయకుడెవరూ లేరనీ, కాంగ్రెస్‌పార్టీ ఏకకుటుంబపాలన, ఏకవ్యక్తిపాలన కిందే వున్నప్పుడు పటిష్టమవుతుందని ఆయన చెప్పారు.

పైలట్ల రక్షణ

వాషింగ్టన్, జనవరి 20:

సాంకేతిక కారణాలవల్ల విధిలేక క్రిందికి దిగిన ఒక అమెరికన్ యుద్ధ విమానంలోని ఇద్దరు పైలట్లను రక్షించినట్లు ఇక్కడికి అందిన సమాచారంబట్టి తెలిసింది.

నారి ఫి-4 యుద్ధ విమానం శత్రువుల రాడార్‌లను ధ్వంసం చేసేందుకు ఉద్దేశించినట్టిది. అది సౌదీ అరేబియాలో దిగవలసివచ్చింది.



చంచల్‌గూడాలో ఆదివారం జరిగిన జాతీయ సమగ్రతా సమావేశంలో విప్లవ గాయకుడు గద్దర్ పాటపాడుతున్న దృశ్యం.
ఈ సమావేశానికి స్వామి అగ్నివేష్‌కూడా వచ్చారు

ధరలు పెంచేవారిపై బాంబులు వేయండి!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 20:

గల్ఫ్...గల్ఫ్...గల్ఫ్...!!

రేడియోలో ఏ స్టేషన్ పెట్టినా గల్ఫ్ యుద్ధ వార్తలే!

టెలివిజన్ ఆన్‌చేసినప్పుడల్లా గల్ఫ్‌యుద్ధవార్తలే!

వార్తాపత్రికలోని ఏ పేజీ త్రిప్పినా గల్ఫ్‌యుద్ధ వార్తలే!

చౌరస్తాల్లో ఏ నలుగురు గుమికూడినా యుద్ధవార్తలే! కానీ ప్రతిఇంట్లో గృహిణులంతా గల్ఫ్‌యుద్ధం గూర్చి కాకుండా "ధరమీద ధరలిట్లా పెరగనట్టే నాగులోనాగన్నా" అంటూ తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ప్రతి నిత్యావసర నరుకుమీద ధరలు పెంచుతున్న దుకాణదారుల మీద గృహిణులు ఆగ్రహావేశాల్ని వెళ్ళగక్కుతున్నారు. "గల్ఫ్ యుద్ధం ఎవరికొచ్చావాలి? ఆ యుద్ధంను సాకుగా చేసుకొని ధరలు పెంచుతున్నవారిపై బాంబులేయాలి" అని మహిళలు దుకాణదారులపై దుమ్మెత్తిపోస్తున్నారు.

శ్రీమతి దుర్గ, శ్రీమతి పద్మ అనే గృహిణులు ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ "గల్ఫ్‌యుద్ధానికి సంబంధించిన వార్తలు పేపర్లలో చదువుతున్నాం, టీవీల్లో చూస్తున్నాం అయినా మాకు అంతుబట్టడంలేదు. గల్ఫ్ యుద్ధంతో సంబంధం లేకపోయినా మనోళ్ళు సరుకులపైన ధరలు పెంచేస్తున్నారెందుకో? బియ్యం, పప్పుదినుసులు మనరాష్ట్రంలో పండేవేకదా! ఎక్కడో ఎడారిలో పండి ఇక్కడికి రావటంలేదు. అయినా వీళ్ళు అమాంతం ధరలుపెంచడమేంటి?" చెప్పారు.

"హోటళ్ళలో చాయ్, కాఫీధరలు అని ఒక బ్యాంకు ఉద్యోగి దగ్గుల వెంకటేశ్వరరెడ్డి వాపోయారు.

ముఖ్యంగా బియ్యంధరని క్వింటాల్‌కు వంద నుంచి రు.150 దాకా పెంచేశారనీ, పప్పుదినుసుల ధరలు సైతం క్వింటాలు వందరూపాయల పై చిలుకు చేసేశారనీ, కిరోసిన్‌ను లీటరు తొమ్మిది, పదిరూపాయలు చేసేశారని ప్రభుత్వపాఠశాలలలో లెక్కలటీచరు ఎక్కిరాల గణపతిరావు పేర్కొంటూ ప్రభుత్వం చర్యలు తీసికొని సామాన్యుల్ని ఆదుకోవలసిన అవసరముందన్నారు.

"పెట్రోలు స్టాక్ ఫుల్‌గా వుందని చీఫ్‌మినిస్టర్ చెబుతున్నాడు కదా సాబ్. గట్లయితే నోస్టాక్ బోర్డు ఎందుకు పెడ్తుండారు పెట్రోల్ డబ్బాలకాడ. ఆ యుద్ధంతో నిజంగా పెట్రోలు కొరత వున్నదేమో! అందుకే వాళ్ళు బోర్డులు పెడ్తున్నారు. మేము ప్యాసెంజర్లకాదు పైసలెక్కువ తీస్కుంటున్నాం" అని ఆటో డ్రైవర్ యాదగిరి అన్నాడు.

"దమ్ముంటే సర్కారోళ్ళు, పోలీసోళ్ళు రైడ్లు చేయాల పెట్రోల్‌బంకులమీద. ఊర్కే స్టేట్‌మెంట్లిస్తే ఎట్లా? పాతబస్తీలోని ప్రజలు ఎంత ఇబ్బంది పడ్తున్నారు వ్యాపారస్థుల దోపిడికి. ముఖ్యమంత్రే ఆకస్మిక తనిఖీలు చేయాలి" అని మజ్లిస్ శాసనసభ్యుడు శ్రీ ఇబ్రహీం బిన్‌మన్కతి అన్నారు.

గృహిణుల ఆగ్రహం

20శాతం పెరిగినధరలు

న్యూఢిల్లీ, జనవరి 20:

గల్ఫ్‌యుద్ధం ప్రారంభం కావడంతో నిత్యావసరవస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. యుద్ధం సుదీర్ఘకాలం కొనసాగేపక్షంలో యీ వస్తువుల కొరత ఏర్పడుతుందనే ఉద్దేశంతో విపరీతంగా సాగుతున్న కొనుగోళ్లవల్ల కూడా యిక్కట్లు ఎదురవుతున్నాయి. అన్ని వస్తువుల ధరలు 5నుండి 20శాతానికి పెరిగాయి.

ఢిల్లీలో పప్పుదినుసులు, నూనెలు, వనస్పతి, టీ,చక్కెర, ఖండసారి, కోడిగుడ్లు సరఫరా తగినంత వున్నప్పటికీ వినియోగదారులు విపరీతంగా కొని నిల్వచేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.అనేక మార్కెట్లలో నిర్దేశితధర కన్నా అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్నారు. వనస్పతి ధర కిలో రు.48 అని నిర్దేశిత ధర వుండగా దానిని రు.50కి పైగా అమ్ముతున్నారు.

టోకుమార్కెట్‌లో వనస్పతి టిన్ రు.600 దాటింది . టీ ధర 20శాతం పెరిగింది. చవకరకం టీ కిలో రు.60 నుండి రు.75కు పెరిగింది. నాణ్యమైన టీ కిలో రు.95 నుండి రు.120కి చేరింది. వంటనూనెల ధర టోకు మార్కెట్‌లో కిలోకి రూపాయి నుండి రు.5లు పెరగగా, చిల్లరమార్కెట్‌లో కిలోకు రు.5 పెరిగింది.

వేరుశనగనూనె ధర కిలో రు.40 దాటి శనివారంనాడు రు.41కి అమ్ముడుపోగా రిఫైన్‌డ్ ఆయిల్ కిలో రు.55 దాటిఅమ్మింది. పాలధరలో ఎలాటి మార్పులేకపోయినా స్వచ్ఛమైన నెయ్యి ధర కిలో రు.80కి పెరిగింది. అవనూనె టోకుమార్కెట్‌లో కిలో రు.80కి పెరిగింది. అవనూనె టోకుమార్కెట్‌లో కిలో రు.31కాగా చిల్లర మార్కెట్‌లో రు.35కి పైగా అమ్ముతోంది.

గత మూడువారాలలో వివిధవస్తువుల ధరలు టోకు, చిల్లరమార్కెట్లలో 25శాతం దాటిపెరిగాయని వర్తకులు చెప్పారు. గోధుమధర గతవారం రు.400 దాటినా డీలర్లకు రు.320కి విక్రయించాలని ప్రభుత్వం భారత ఆహారసంస్థను ఆదేశించడంవల్ల ధర తగ్గింది. అయితే గతవారంతో పోలిస్తే ధర పెరిగినట్టే. ప్రస్తుతం గోధుమ రు.340, 370 మధ్య వుంది. అట్టాధర 10కిలోల బస్తా గతవారం రు.44 వుండగా యిప్పుడు రు.52కి పెరిగింది. తమిళనాడు తిరువిరాపల్లిలోకూడా ధరలు పెరిగాయి. బియ్యం కిలో రు.8.90 కి పెరిగింది.

"ప్రభుత్వవైఫల్యం"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 20:

సింధుశాఖ సంక్షోభాన్ని ఆసరాగా తీసుకుని రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి అక్రమ నిల్వలకు పాల్పడుతున్న వ్యాపారస్థులపై కఠినమైన చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని శాసనసభలో బి.జె.పి నాయకుడు శ్రీ సి.హెచ్.విద్యాసాగరరావు ఆరోపించారు.

ఈరోజు ఆయన పత్రికావిలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పౌరసరఫరాలశాఖ నిఘా విధానాన్ని సమాయత్తం చేసి నిత్యావసర వస్తువుల అక్రమ నిల్వలను వెలికి తీయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జిల్లాలలో రెవెన్యూ కార్యాలయాల ముందు పెట్రోలు బంకులలో పెట్రోలు నిల్వలను ఎంతమేరకు ఉన్నవి ప్రదర్శించాలని ఆయన సూచించారు.

ప్రజలు నిత్యావసర సరుకులను అత్యధికంగా కొనుగోలు చేసి నిల్వ ఉంచడంవల్ల ధరలు పెరుగుతున్నవని ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి చేసిన ప్రకటన విచిత్రంగా వున్నదని నిత్యావసర సరుకులు సామాన్య ప్రజానీకం అవసరాలమేరకు మాత్రం కొనుగోలు చేస్తారని అంతకంటే ఎక్కువ కొనుగోలు చేయడానికి వారివద్ద డబ్బుకూడా వుండదని ఆయన అన్నారు.

వ్యాపారులు ఎక్కువ మొత్తంలో నిత్యావసర వస్తువులు అక్రమంగా నిల్వ చేస్తున్నారని ఆయన అన్నారు.

గల్ఫ్ ప్రాంతంలో రాష్ట్రానికి చెందిన వారి వివరాలను యోగక్షేమాలను తెలుసుకోవడానికి జిల్లాలలో కంట్రోలురూంలను నెలకొల్పాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో ఎంత మంది స్వాతంత్ర్య సమరయోధులు వున్నారని వారికి పింఛనుల రూపంలో ఎంత మేరకు నిధులను ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదో ప్రభుత్వం ఒక శ్వేతపత్రాన్ని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

బోగస్ స్వాతంత్ర్య సమరయోధులను ఏరివేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక ఉన్నతస్థాయి సంఘాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

స్వాతంత్ర్య సమరఫలకోసం పోరాడిన వారు గ్రామాలలో ప్రభుత్వసహాయం అందక కృంగి కృశించిపోతుంటే బోగస్ స్వాతంత్ర్య సమరయోధులు కేంద్రం నుంచి పింఛను, రైల్వేలలో ఎయిర్ కండీషన్ బోగీలలో ప్రయాణ సౌకర్యం, వైద్యసదుపాయాలు పొందుతున్నారని ఆయన వివరించారు.

బోగస్ స్వాతంత్ర్య సమరయోధులు వేలాదిమంది పింఛనులను పొందుతున్నారని అందుకు సంబంధించిన వివరాలను ఆయన పత్రికలవారికి తెలిపారు.

'నాటో' హెచ్చరిక

వాషింగ్టన్, జనవరి 20:

టర్కీపై దాడిచేస్తే ఇరాక్‌పై దాడికి దిగుతామని నాటోకూటమి హెచ్చరించింది.

టర్కీపై ఎలాటి దాడి జరిపినా ఆ దాడి మొత్తం నాటోకూటమిలోని 16దేశాలపై దాడిగా భావిస్తామని నాటో ప్రధానకార్యదర్శి ఓనర్స్ హెచ్చరిక చేశారు.

అమెరికా యుద్ధవిమానాలు టర్కీలోని స్థావరాలను వినియోగించుకోవడాన్ని కవ్వింపుచర్యగా పరిగణించకూడదని, ఆ స్థావరాలను ఉపయోగించుకోనివ్వడం ద్వారా టర్కీ ఐక్యరాజ్యసమితి తీర్మానాల అమలుకు దోహదపడుతోందని మాన్‌ఫ్రెడ్ ఓనర్స్ వివరించారు. టర్కీలోని నాటో స్థావరాన్ని అమెరికా యుద్ధవిమానాలు ఉపయోగించుకోవడానికి అనుమతించాలన్న టర్కీ నిర్ణయంపై బెల్జియంలో నాటో రాయబారుల సమావేశంలో చర్చించిన తరువాత ఆయన యీ ప్రకటన చేశారు.

ఇరాక్ ఉత్తరప్రాంతంలోని లక్ష్యాలను ధ్వంసం చేయడానికి దాదాపు 40 అమెరికన్ యుద్ధ విమానాలు టర్కీస్థావరం నుండి వెళ్లాయి.

ఇజ్రాయెల్‌పై ఇరాక్ మళ్లీ దాడిజరిపితే ఎదుర్కొనవి ఎదురుదెబ్బ తీయడానికి అమెరికా 'పేట్రియాట్' క్షిపణులను యుద్ధ విమానాల ద్వారా చేరవేస్తోంది. అమెరికా సిబ్బంది ఆ క్షిపణివ్యవస్థను నిర్వహిస్తుంది. కొన్ని క్షిపణులు యిప్పటికే ప్రయోగానికి సిద్ధంగా వున్నాయి. ఇరాక్ స్కడ్ క్షిపణులను రెండవసారి ఇజ్రాయెల్‌పై ప్రయోగించినప్పటికీ ఎదురుదాడికి దిగకుండా వుండడానికి ఇజ్రాయెల్ అంగీకరించడంతో అమెరికా యీ చర్య తీసుకుంటోంది. ఇరాక్ సాగించిన క్షిపణిదాడులు రెండింటిలో 47మంది ప్రజలు గాయపడినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. ఇదిలా వుండగా బహుళదేశీయ దళాలు యికపై బాంబుదాడులను ఇరాక్ పదాతిదళాలపై సాగిస్తాయని, ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ నివాసానికి రక్షణగా వున్న దళాలపై దాడికి కూడా సుశిక్షితులైన సైనికులు సన్నద్ధులవుతున్నారని అమెరికన్ సీనియర్ అధికారులు తెలిపారు.

యుద్ధం ప్రారంభం అయినప్పటి నుండి యిప్పటివరకూ బహుళదేశీయ దళానికి 140 విమానాలను కూల్చివేసినట్లు ఇరాక్ ప్రకటించగా తాము కేవలం 13 విమానాలను మాత్రమే నష్టపోయామని సమైక్యదళాలు పేర్కొన్నాయి. వీటిలో 6 అమెరికన్ విమానాలు, 2 బ్రిటిష్ విమానాలు, 4 ఇటాలియన్ విమానాలు, 1 కువైట్ విమానం వున్నట్లు వారు వివరించారు. సమైక్య దళాల దాడిలో 31మంది సైనికులతో సహా 70మంది మరణించినట్లు ఇరాక్ తెలిపింది.

గోర్బచేవ్ ఆదేశం

ఇరాక్‌లోని సోవియట్‌పౌరులందరి తరలింపులపనిని సోవియట్ అధ్యక్షుడు మిఖాయిల్ గోర్బచేవ్ ఆదేశించారు.

సోవియట్ టెలివిజన్ ఈ సమాచారాన్ని వెల్లడించింది. బాగ్దాద్‌లోని సోవియట్ రాయబార కార్యాలయంలో కొన్ని మంది మాత్రమే వుండాలని పేర్కొంది. అయితే సోవియట్లను ఇరాక్ నుండి ఎలా తరలిస్తారో తెలియజేయలేదు. ఇదిలా వుండగా మొరాక్కో రాజు హసన్ గల్ఫ్‌యుద్ధానికి సమస్తి పలకటానికి, తోటి అరబ్‌రాజు హుస్సేన్ కాల్పుల విరమణకు కొన్ని ప్రతిపాదనలు చేశారు.

మౌరిటానియా ప్రభుత్వం ఇరాక్‌కు మద్దతు తెలుపుతూ కాల్పుల విరమణకు కృషిచేయాలని ఇస్లామిక్, అరబ్ దేశాలకు విజ్ఞప్తి చేసింది. యుద్ధవిరమణకు తాము కూడా ప్రయత్నిస్తున్నామని ఇరాన్ ప్రకటించింది.

భారత్ కృషి

న్యూయార్క్‌లో భద్రతాసమితి ప్రస్తుత అధ్యక్షుడు ఇరాక్ రాయబారులను కలుసుకొని యుద్ధవిరమణకు భారత్ చేసిన ప్రతిపాదనలను అందజేశారు. దానితోపాటే సోవియట్ యూనియన్ శాంతి పథకాన్ని కూడా అందించారు. అయితే యీ రెండు పథకాలకూ భద్రతాసమితిలోని సభ్యులందరి అంగీకారం లభించలేదు. ఇరాక్ యీ ప్రతిపాదనలపట్ల తన వైఖరిని సోమవారంలోగా వివరిస్తుందని ఆశాభావాన్ని ఇరాక్ రాయబారి వ్యక్తం చేశారు.ఇదిలా వుండగా అన్ని శాంతి ప్రతిపాదనలను తిరస్కరించి, కువైట్ తమదేశంలో 19వ రాష్ట్రంగా వుండిపోతుందని యింతకు ముందే ఇరాక్ స్పష్టంచేసింది. సోవియట్ అధ్యక్షుడు మిఖాయిల్ గోర్బచేవ్ శాంతి కృషిపట్ల అమెరికా విదేశాంగశాఖ అనుమానాలను వ్యక్తంచేసింది.

ఇరాక్‌పై దాడికి నిరసన

ఇరాక్‌పై దాడిపట్ల అనేక దేశాలలో నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి. వాషింగ్టన్‌లో అధ్యక్షభవనం ఎదుట వేలాదిమంది ప్రజలు గుమిగూడి యుద్ధాన్ని అంతంచేయాలని నినాదాలు చేశారు.

బ్రిటన్, ఆస్ట్రేలియా, స్పెయిన్, జర్మనీ, లిబియాలలో కూడా పెల్లుబ్బుతున నిరసనప్రదర్శనలు జరిగాయి.

చాలాఆయుధాలున్నసద్దాం

(1వ పేజీ తరువాయి)

కురాగలుగుతున్నాయి.

అయితే ఇజ్రాయెల్‌పై ఇరాక్ దాడులవల్ల, ఇరాక్‌పై దాడినుండి తిరిగివస్తున్న అమెరికన్, బ్రిటిష్, ఫ్రెంచ్ పైలట్లు నివేదికలవల్ల వైమానిక యుద్ధం యింకా పూర్తికాలేదనీ, పదాతి యుద్ధానికి సమయం రాలేదని భావిస్తున్నారు. ఇరాక్, కువైట్‌లపై బాంబులువేసి తిరిగివచ్చిన పైలట్లు విమాన విధ్వంసక దాడులలో ఇరాక్ అత్యంత సమన్వయ పూర్వకంగా వ్యవహరిస్తుందనే హెచ్చరిక చేశారు.

"ఈ యుద్ధ దినాలు సుదీర్ఘంగా మారవచ్చు. మనమీద ప్రయోగించడానికి సద్దాంవద్ద యింకా చాలా ఆయుధాలు వున్నాయి" అని రాయల్ ఎయిర్‌ఫోర్స్ స్క్వాడ్రన్ లీడర్ మైక్ రాన్‌డోట్ అన్నారు. భూతలంనుండి అంతరిక్షంలోకి పుంజుమ్మగించే క్షిపణులను వినియోగించడం ద్వారా ఇరాక్ విమానాలను బాంబింగ్‌నుండి నిరోధించి కువాయిట్‌ను రక్షిస్తున్నామని ఫ్రెంచ్ సైనిక ప్రతినిధి ఒకరు తెలిపారు. బాగ్దాద్‌పై దాడినుండి తిరిగివచ్చిన అమెరికన్ పైలట్లు ఇరాక్ యుద్ధం తొలిదశలో జరిపినంతగా విమాన విధ్వంసకదాడులు సాగించలేదని, అయితే సాగిస్తున్న దాడులుమాత్రం చాలా సమన్వయంగా సాగుతున్నాయని అన్నారు.

"ఇలా విమాన విధ్వంసకదాడులు తగ్గిపోవడంవల్ల వారిదగ్గర క్షిపణులు తగ్గిపోయాయని భావించవచ్చు. కానీ అలా అనుకోవడం మన ఆశ మాత్రమే. వారు ప్రస్తుతం అనుసరిస్తున్న సమన్వయపూర్వక దాడులవల్ల తమదగ్గర వున్న క్షిపణులను కట్టలు కట్టలుగా ఆకాశంలోకి వెదజల్లడం కాకుండా ఖచ్చితంగా లక్ష్యాన్ని భేదించే క్రమశిక్షణతో వాడుతున్నారని అనుకోవాలి" అని కెప్టెన్ ధార్మ్ ఆంధ్రోస్ అన్నారు.

ఇరాక్ కువాయిట్‌లపై జరిగిన తొలి దాడిలో విజయాలు సాధించడం, దానివల్ల విర్రవీగిన ఆశోత్సాహాల కారణంగా త్వరలో పదాతియుద్ధం ప్రారంభమవుతుందనే భావం పదాతిదళాలలోనూ, యుద్ధవార్తలను అందిస్తున్న విలేకరులలోనూ ఏర్పడింది. కానీ అది అంత త్వరగా జరిగేదికాదని యిప్పుడు తెలుస్తోంది. యుద్ధం ప్రారంభం కావడానికి ముందే అమెరికన్ కమాండర్లు "నెలలోగా వైమానికయుద్ధం ముగిసిపోతే అది ఆశ్చర్యమే" అని అన్నారు.

ఇరాక్‌పై బాంబింగ్, క్రూసీ క్షిపణుల ప్రయోగం, అనుసంధాన శాస్త్రీయాలు సాధిస్తున్న విజయాలవల్ల అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్ ఎడారినెలలో రక్తపాతం కలిగించే పదాతియుద్ధానికి యిప్పుడే దిగకపోవచ్చునని భావిస్తున్నారు. వైమానికదాడులు సాగించి క్షేమంగా తమ పైలట్లు తిరిగి వస్తున్నప్పుడు అనవసరంగా తమ పదాతిదళాలకు నష్టం కలిగించే చర్యలకు దిగరాదని వారి భావన.

ప్రస్తుతం సాధిస్తున్న విజయాలు, అతి స్వల్ప ప్రాణనష్టం అంచనావల్ల ఇరాక్ పని అయిపోయిందని, ఎదురుదాడి చేసే సామర్థ్యం నశించిందని కొందరు భావిస్తున్నారు. కానీ సద్దాంవద్ద ఇంకా ప్రధానమైన మార్గాలు కొన్ని వున్నాయి. వాటిలో కువాయిట్, దక్షిణ ఇరాక్‌లలో వున్న లక్షలాది సైన్యం ముఖ్యమైంది. ఎడతెరిపి లేకుండా బాంబులవర్షం కక్కురుస్తున్న యీ దళాలు తొలగిపోలేదు, లొంగిపోలేదు.

మరోవంక ఇరాక్ రసాయనిక ఆయుధాల భయం వుండనే వుంది. కానీ బహుదేశీయ దళాలు ప్రయోగిస్తున్న "స్కడ్" క్షిపణులవల్ల వాటిని ఇరాక్ భద్రంగా దాచి వుంచాల్సి వస్తోంది. ఇంతకీ క్షిపణి సహాయంతో రసాయనిక ఆయుధాలను ఇరాక్ ప్రయోగించగలదనే విషయం యింతవరకూ రుజువుకాలేదు. ఇదిలా వుండగా ఇరాక్ జెట్ విమానాలు ఎప్పటికప్పుడు ఘర్షణనుండి తప్పించుకుపోవడం, ఇరాక్ యుద్ధ విమానాలు భూగర్భంలో భద్రంగా వున్నాయనే భావన అమెరికన్ కమాండర్లకు ఆందోళన కలిగిస్తోంది.

అత్యంత నిపుణులైన బహుదేశీయ పైలట్లతో నేరుగా యుద్ధానికి దిగడం సద్దాంకు యిష్టంలేదని, అంతరిక్ష యుద్ధంలో కొంత తెరిపి ఏర్పడగానే తన యుద్ధవిమానాలతో ఆ దళాలను ఉక్కిరిబిక్కిరి చేయాలని సద్దాం ఆలోచిస్తున్నాడని అమెరికన్ కమాండర్లు భావిస్తున్నారు. అలాగే సౌదీఅరేబియాలోకి రసాయనిక ఆయుధాలు ప్రయోగించడం, గల్ఫ్‌లోని యుద్ధనౌకలను ధ్వంసం చేయడానికి క్షిపణుల ప్రయోగం సద్దాం వ్యూహమని, ఆ అవకాశంకోసం వేచి వున్నాడని వారు వూహిస్తున్నారు.



జనవరి 30న శాస్త్రోక్తంగా ఆవిష్కరించనున్న ఆలయం.

రామకృష్ణాబీచ్‌లో నూతన ఆలయం

విశాఖపట్నం, జనవరి 20: (నవవార్త) : "రామకృష్ణా బీచ్" అని పిలువబడే సముద్ర ప్రాంతాన నరిగొత్త అందాల్ని అందించే మరో శోభల వెలిసింది. రామకృష్ణ మఠం వారు సుమారు రు. 40 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ ఆలయాన్ని ఈ జనవరి 30న ఆవిష్కరిస్తారు. ఈ విషయాన్ని స్థానిక రామకృష్ణ మఠం అధిపతి శ్రీ స్వామి తత్వబోధానంద విలేకర్ల సమావేశంలో వెల్లడించారు.

విశాఖపట్నంలో రామకృష్ణ మఠం వారు రూ 60 లక్షలు వ్యయం గల ఆధ్యాత్మిక ప్రచార, సేవా కార్యక్రమాల భవన సముదాయం నిర్మాణ కార్యక్రమం చేపట్టారని, ఇందులో భాగంగా ఈ శోభల, ఒక ఆరోగ్య, వైద్య కేంద్రం, ఒక గ్రంథాలయ భవనం, ఒక ప్రార్థనా మందిరం మొదలగునవి సిద్ధమవుతున్నట్లు తెలియజేశారు. ఆరోగ్య వైద్య కేంద్ర భవన నిర్మాణానికి "కళాబంధు" శ్రీ టి. సుబ్బరామిరెడ్డి రూ. 4 లక్షలు విరాళం ఇచ్చినట్లు ఆయన తెలియజేశారు. ఈ సముదాయంలోని వివిధ విభాగాల ప్రారంభోత్సవాల్ని జనవరి 29, 30, 31 తారీఖులలో వైభవంగా నిర్వహించడానికి కార్యక్రమం రూపొందించారు. రాష్ట్ర గవర్నర్ శ్రీ కృష్ణకాంత్, రామకృష్ణ మఠం కేంద్ర కార్యాలయం అధిపతి శ్రీ భూతేశానందజీ మహారాజ్ పాల్గొంటారు. ఈ ఉత్సవాలలో 250 మంది స్వామిజీలు వివిధ ప్రాంతాలనుంచి వచ్చి పాల్గొంటారని కూడా శ్రీ తత్వబోధానంద తెలిపారు.

జనవరి 29న వాస్తు పూజ, యజ్ఞం, ఇతర సాంప్రదాయాలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. అదే రోజు సాయంత్రం ప్రసిద్ధ పరికథకులు శ్రీ కోట సచ్చిదానందశాస్త్రిచే హరికథాగానం వుంటుంది. జనవరి 30న రాత్రంగా నిర్మించిన ఆలయ ప్రారంభోత్సవం వుంటుంది. ఆరోజు ప్రసిద్ధ నాట్యాచార్య శ్రీ నటరాజ రామకృష్ణ ఆధ్వర్యాన "శివతాండవం" నృత్య ప్రదర్శన వుంటుంది. జనవరి 31న భారతదేశ వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన తత్వ చింతనాపరుల సదస్సు జరుగుతుంది. ఈ సదస్సులో రాష్ట్ర గవర్నర్ శ్రీ కృష్ణకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. స్వామి రంగనాథానంద (హైదరాబాద్) ఈ సదస్సుకు అధ్యక్షత వహిస్తారు. స్వామి పరమార్థానంద ప్రసంగిస్తారు.

మహారాష్ట్ర వ్యవహారం రాజీవ్ జోక్యం

న్యూఢిల్లీ, జనవరి 20:

మహారాష్ట్ర కాంగ్రెస్(ఐ)లో తలెత్తిన సంక్షోభాన్ని స్వయంగా పరిష్కరించేందుకు పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్ గాంధీ నిర్ణయించుకున్నారు. ముగ్గురు సభ్యులతో కూడిన పార్టీ పరిశీలక బృందం శనివారం బొంబాయినుండి తిరిగి వచ్చిన తరువాత జరిగిన సమావేశంలో శ్రీ రాజీవ్‌గాంధీపై నిర్ణయం తీసుకున్నారు. పరిశీలక బృందానికి శ్రీ జె.బి.పట్నాయక్ నాయకత్వం వహించారు. బొంబాయిలో జరిగిన పరిణామాల గురించి శ్రీ రాజీవ్‌గాంధీకి తెలిపారు.



సిండికేట్ బ్యాంక్ స్టాఫ్ ట్రెయినింగ్ కాలేజీలో బాబాసాహెబ్ అంబేద్కర్ శతజయంత్యుత్సవ సభను పురస్కరించుకొని ప్రధానోపన్యాసం చేస్తున్న రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సంక్షేమ ఆర్థిక సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎం.వి.పి.సి.శాస్త్రి. ఫొటోలో సిండికేట్ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ గార్నెట్.ఎ.రీగో, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి.ఎన్.రాధాకృష్ణ ప్రభృతులును కూడ చూడవచ్చు.

గ్రామీణాభివృద్ధికి బ్యాంకులు మరింత కృషిచేయాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 20:

గ్రామీణప్రాంతాల అభివృద్ధికి బ్యాంకులు గణనీయంగా కృషిచేయాల్సిన అవసరం ఎంతైనావుందని రాష్ట్ర షెడ్యూల్డుకులాల ఆర్థికసంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎం.వి.పి.సి. శాస్త్రి పేర్కొన్నారు.

సిండికేట్‌బ్యాంక్ స్టాఫ్‌ట్రైనింగ్ కళాశాలలో షెడ్యూల్డుకులాల, తెగలకు చెందిన అధికారులకోసం ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రధానోపన్యాసం చేస్తూ శ్రీ శాస్త్రి పైవిధంగా పేర్కొన్నారు. ప్రభుత్వం అమలుపరుస్తున్న సామాజిక, ఆర్థిక అభివృద్ధి పథకాలకు అనుగుణంగా దారిద్ర్యరేఖకు దిగువనవున్న ప్రజలను ఆదుకోటానికి బ్యాంకులు కృషిచేయాలని ఉద్బోధించారు. గ్రామీణ ప్రాంతాల్లో బడుగువర్గాలవారికోసం సిండికేట్‌బ్యాంక్ చేస్తున్న కార్యకలాపాలను ఆయన ప్రశంసించారు.

సభకు అధ్యక్షతవహించిన సిండికేట్ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ జి.ఎ.రీగో మాట్లాడుతూ షెడ్యూల్డు కులాల,తెగల వారికోసం తమ బ్యాంకు అనేక పథకాలను అమలుపరుస్తున్నదని చెప్పారు.

స్టాఫ్‌కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ వి.ఎన్. రాధాకృష్ణ తొలుత స్వాగతం పలుకగా పిదప శ్రీ జి.హెచ్.ఎన్.గుప్తా వందన సమర్పణ చేశారు.

పోలీసుకీచకులపై విచారణకుడిమాండ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 20:

విజయవాడకు చెందిన విద్యార్థిని కుమారి మల్లీశ్వరిపై పోలీసులు జరిపిన మానభంగం సంఘటనపై